శ్రీ

శుద్ధాంధ్ర నిర్వచన

సత్యావివాహము

గ్రంథకర్త:

అష్టావధాని,

జంగా హనుమయ్యాచౌదరి



బెజవాడ:
ఆంధ్రగ్రంథాలయ ముద్రాశాల యందు
క. కోదండరామయ్యగారిచే
ముద్రింపఁబడియె.

1925.

క్యాలికో బైండు రు 0-12-0]   [రేపరు బైండు 0-8-0



గ్రంథకర్త:

జంగా హనుమయ్య చౌదరి.

పీఠిక

మృదుమధురమగు మనయాంధ్రవాఙ్మయమునందుఁ గావ్యనియమములు కర్ణాట ద్రవిడ సంస్కృతాది భాషలనుండి యాదికవులు సేకరించి గ్రంథరచనమునకు దొరకొనిరని పరిశోధకులు వాకొనుచున్నారు. నన్నయభట్టారకుఁడు మొదలు అల్లసాని పెద్దనవఱకుఁగల కవులందఱు సంస్కృతాంధ్రమిశ్రముగఁ గావ్యము రచించుచుఁ బ్రాగల్భ్యమునకుమాత్రము అందందు శుద్ధాంధ్ర పద్యములు చిత్రగర్భబంధకవిత్వములు వ్రాయుచు వచ్చిరి. శ్రీనాథునినాటనుండి తెలుఁగుకవిత సంస్కృతపదభూయిష్ఠమై చాలవఱకు నాంధ్రత్వమునే మఱచినది. ఆధునికకవులలోఁ బలువురు తామువ్రాయునది యాంధ్రకావ్య మనుమాట మఱచికాఁబోలు కేవల సంస్కృతసమాసబంధురముగఁ బొత్తములవ్రాసి యాదికవుల యాదర్శము దూరగులైరి.

ఈ యదనున మధురతరమగు నాంధ్రవాఙ్మయము ప్రబంధరచన యోగ్యము, మనోహరతరమని సాటి శుద్ధాంధ్రకావ్యరచనమునకు మార్గదర్శకుఁడైన పొన్నిగంటి తెలగన్న ప్రశంసాపాత్రుఁడు. ఆంధ్రభాషావ్యక్తిత్వము నీయనఘుఁడు కావ్యముఖమునఁ జరించుటాది పలువురు కవులు శుద్ధాంధ్రకావ్య కల్పనాభిముఖులగుట కవకాశము చిక్కినది. తెలగన్నకవి తెలుఁగుబాస నుద్ధరించుటకే భాషానామము దాల్చి యుండనోపు. శుద్ధాంధ్రభాషాస్వరూపనిరూపణమునకు లక్ష్యలక్షణములు చాలినన్ని లేనితరుణమునఁ దాను

శుద్ధాంధ్ర గ్రంథరచనము గావింప దొరకొనుట కష్టసాధ్యమని యాతఁడీ క్రిందివిధముగ యయాతిచరిత్రమునఁ గృతిపతి యనినటుల వ్రాసికొని యున్నాఁడు.

"ఉ॥ అచ్చ తెనుంగు పద్యమొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందురదియెన్నుచుఁజెప్పలుపొత్తమెల్ల ని
ట్లచ్చ తెలుఁగునన్ నొడువనందులచందమెఱుంగువారు నిన్
మెచ్చరొ యుబ్బరంబనరొ మేలనరో కొనియాడరో నినున్"

శుద్ధాంధ్ర గ్రంథరచనమునకుఁ ద్రోవదీసి కావ్యరచనమునఁ గృతార్థుఁడైన తెలగన్నకు బిదపఁ గూచిమంచి తిమ్మకవి క్రొత్తపోకడలతో నచ్చ తెనుంగు కబ్బముల రెంటిని మనోహరముగ వ్రాసెను. ఆవల శుద్ధాంధ్రకవితలోఁ జిత్రరచనలు గూర్చి మరింగంటి సింగరాచార్యకవి సీతాకళ్యాణాది శుద్ధాం నిరోష్ఠ్యగ్రంథముల రచించి యందు నిరోష్ఠ్యాది వింశతి ప్రబంధనిర్మాణుఁడనని చెప్పుకొనెను. ఆధునికులలో శుద్ధాంధ్ర ధ్రగ్రంథరచనాధురీణులు కొలఁదిమంది కలరు వీరిలో సత్య విజయము రచించిన పార్థసారథికవి, శుద్ధాంధ్రనిర్వచన నిరోష్ఠ్య నలచరిత్రాదులు వ్రాసిన వీరేశలింగంపంతులువారు లోనగు కవివర్యు లగ్రగణ్యులు. వీరందఱు శుద్ధాంధ్రసారస్వతమునకుఁ బ్రాణదానము గావించిన ధన్యులు.

పూర్వోక్త చరిత్రవిశిష్టమగు శుద్ధాంధ్రమున సత్యావివాహమును నాలుగాశ్వాసముల నిర్వచనకావ్యముగ వ్రాసి యాంధ్రభారతీ చరణసన్నిధిని సమర్పించి ధన్యుఁడైన కవి జంగా హనుమయ్య కమ్మకులజుఁడు. ఈయన గురు సేవఁనను

స్వకృషివలనను సారస్వతాభినివేశము నార్జించి యీ నిర్వ
చన శుద్ధాంధ్రకావ్య మొనరించెను. ఇందలి ప్రధాన కథాం
శము భాగవతమునందుండి తీసికొనఁబడి ప్రబంధానుకూల
ములగు కొలఁదిమార్పులు గావింపఁబడెను. మూలానుసార
మగు జాంబవతీ పరిణయము కూడ నిందుఁ జేర్పఁబడెను.
పూర్వకవులవలెఁ బ్రకృత గ్రంథకర్తయు నీసత్యావివాహ
మునఁ గథాంశమునకంటె వర్ణనాంశమునకే ప్రాముఖ్య మొసం
గెను. అందుచేఁ బురవర్ణనము, నాయికావర్ణనము, శ్రీకృష్ణ
సందర్శన వర్ణనము, వివాహవర్ణనము లోనగు వర్ణనాంశములు
గ్రంథభాగము నావరించుటచేఁ గథాకల్పనమునఁ గవికృషి
చేయ నవ్వులికాదయ్యెను. అగుగాక! కవిత మృదుమధురము
గను కూర్పు బింకముగలదిగను ధారాశుద్ధి గలదిగ నుంటచే
నీగ్రంథ౦ం చదువఁ జదువఁ జవులూరుచున్నది. కవి యాథు
నికుఁడని తెలుపకున్నచో నీకబ్బము తొల్లింటి కవి చెప్పెనని
భాషాపరిశోధకుఁడేని విశ్వసింపఁదగినంత సారళ్యముగ నీ
శుద్ధాంధ్రగ్రంథ మలరారుచున్నది. ప్రథమ ప్రయత్నమైనను
గవి యిందు కృతకృత్యుఁడయ్యెనని మావిశ్వాసము. గ్రంథము
నందలి కొలువువర్ణనము మనోహరముగ నున్నది. అందందు
గల సామెతలు మనోజ్ఞములుగ నున్నవి. మూడవ యాశ్వా
సములో సత్రాజిత్తు సోదరునకై విలపించు భాగమునఁ గవి
తనకుఁగల రచనా కౌశలము బూర్తిగఁ జూపియున్నాఁడు.
తమ్ముని, శ్యమంతకమునుగూర్చి విలపించు,

సీ॥ "తమ్ముఁడా! హా! శ్యమంతకమా"

అనుపద్యము రచనాప్రాగల్భ్యమున భాగవతము నందలి సత్యాప్రసంగ్రామములోఁగల "శాకేందుబింబమై రవి బింబమై యొప్పు" అనుపద్యము పొందనగు గౌరవము బడయఁదగి యున్నది. సత్యాకృష్ణుల క్రీడావర్ణన మీనాటి నాగరకులకంటెఁ బ్రబంధపాఠకుల నానందపఱచును.

యవనపదములు కొన్ని దేశ్యములుగ నీకావ్యమునఁ బ్రయోగింపఁబడెను. ఇండియా, సబ్బున, మైచికిలి యొనర్చుట లోనగు పదములుఁగూడ నిందుఁగలవు. కథాంశములు తెలుపువాఁడు సూతుఁడు, వినువారు మునులుగాన నీరెంటిని సూతునిచేఁ జెప్పించుట బాగుండదని మాతలంపు.

గ్రంథప్రచురణమున కవకాశము లేక చిరకాలము నుండి నిలువయుంచఁబడిన యీప్రబంధమును విని యానందించి భాషాభిమానముచే ముద్రించి ప్రకటింపఁదొడ్పడిన సారస్వతరసజ్ఞులు నుదారశీలురునగు మ. రా. రా. శ్రీ జవ్వాజి వీరయ్యగారియెడఁ బాఠకులు కృతజ్ఞులు కాకపోరు.

ఆంధ్రసోదరు లీ నూతనగ్రంథము నాదరించి యిందలి ణముగ్రహించి కవిశ్రమ సార్థకమొనరించి యింక నిట్టిగ్రంథ ంలను రచింపఁ గవిని ప్రోత్సహింతురని మావిశ్వాసము.

నందిగామ,
9—10—25.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

మనవి

అయ్యలారా! నావిన్నప మించుకయాలకింపుఁడు. ఈ యచ్చ తెలుఁగుకబ్బమును నేను సుమారు పదియేండ్లకిందట వ్రాసియుంటిని. అచ్చ తెలుఁగనఁగా దొలుతటి కబ్బములయందు వాడినట్టియు నిప్పుడు లోకులు వాడుచున్నట్టియుఁ జులకనై యందమైనబాస. ఇది కలగూరగంపవంటిది. ఇదియకాదు, జగమునంగల బాసలన్నియు నిట్టివే. ఈ తెలుఁగునందు సంస్కృతముకాని పలుకులన్నియు నుండును. పేరులు, బిరుదులు వచ్చునప్పుడు సంస్కృతముకూడ వాడబడును. తక్కిన సంస్కృతపుమాటలనుమాత్ర మేలపలుకకూడదనిన నవియన్నియు నించుకంత మార్పుఁజెంది తెలుఁగై తెలుఁగునందు గలిసియే యున్నవి. చాలమంది కీతెలుఁగు చిన్నబాసయనియు దీనియందేపొత్తములును వ్రాయుటకు వీలులేదనియుఁ దలంపు. అట్లుగాక దీనిని జాలపెద్దబాసగాఁజేసి దీనియం దన్నిరకములపొత్తములను పాటలు పద్దెములవగైరాలతో నింపుగాఁ గూర్చవచ్చునని తలంచి పొన్నిగంటి తెలగన మొదట నీక్రొత్తదారిం ద్రొక్కెను. తరువాత కూచిమంచి తిమ్మనమొదలగువారీదారి నడచిరి. ఈదారియం దేమిమంచికలదనిన తెలుఁగుకన్నియను సంస్కృతమను దేవేరికి నూడిగఁపుఁగత్తెనుగాఁ జేయకుండుటయుఁ దెలుగువారందరు సంస్కృతమును నేర్చియుండినఁగాని తెలుఁగుపొత్తములు తెలియవీలులేదను గాసిఁ దొలఁగించుటయును; అయితే తెలుఁగువారు సంస్కృతము నేర్చుటయే గాసియనుచున్నాఁడవుగదా! తెలుఁగులోనికి పరాయి బాసల

మాటలన్నియు జేర్చుకొనుట కొడంబడుచున్నారే, యవి యన్నియు నేర్చుటకేమియుఁ దిప్పలు లేవా యందురేమో. పరాయిబాసల మాటలన్నియుఁ జేర్చుకొనుటకు మున్నటివైకెసరు లొప్పియుండలేదు. తెలుఁగువారికి మామూలుగాఁ దెలిసి యుండి తెలుఁగుమాదిరిగానే వాడుకొనుచున్న మాటలవరకే యని తెలియుఁడు. నేటివరకుఁ జాలమంది వైకెసరులు సంస్కృతపు నుడులవరుసయనెడి యినుపగొలుసునకుఁ జివర నొకచిన్న తెలుఁగుపలుకనెడి యుచ్చునుపెట్టి యిది చేదత్రాడనఁ జొచ్చిరి. ఈ తెలుఁగుబావిలోని నీటిని చేదుటకు గొలుసును పట్టి లాగగలిగినవాఁడు, నుచ్చునుతీయగలిగినవాఁడు గావలసి వచ్చినది. ఇనుపగొలుసునుమోసి లాగగల్గినవాఁ డుచ్చుతీయలేడు. ఉచ్చుఁదీయనెఱిఁగినవాఁ డినుపగొలుసును లాగజాలఁడు. చేదను తయారుచేయుటకుఁ గమ్మరిపనియుఁ గాపుపనియుఁ దెలిసినవాఁడు గావలయును. ఈచేదకు తెలగన కొబ్బరి, జనుప, గోఁగు మొదలగు నారలతో త్రాడువేసి చూపించినాఁడు. ఇట్టిత్రాడు చేదకు మిగుల బాగుగానుండును. ఈలాగున పెద్దపెద్ద మోకులనువేసి తెలుఁగుతేరులను జులకనగా మనము లాగవచ్చును. పరాయిపలుకులు మనము గైకొనిన మన తెలుఁగుచెడిపోయి తెలియకుండఁబోవునని కొందరెంచెదరు. మున్నటి సంస్కృతపుగబ్బములందును, సంస్కృతముగలసిన తెలుఁగు పొత్తములందును, ప్రాఁబల్కులయందును, గ్రీకు, తురక, అరబ్బి, పారసీకుల మాటలెన్నియో చేరియున్నవి. మనకు పొంతనున్న ద్రవిడ, కర్నాటక, మహారాష్ట్ర, ఘూర్జర, ఓఢ్ర, హిందీమొదలగు బాసలు మనబాసయందు చేరియున్న

మాటఁ జెప్పనక్కరయే లేదు. అట్టిమాటలన్నియు నిప్పుడు
వినసింపై, కినసొంపై మనకుఁ జులకనగా దెలియుచుండుట
లేదా? మొదట నేబాసయు నొరులమాటలు గైకొనక
పెంపొందదు. ఒరులమాటలు విని కైకొన నొల్లనివారు మోటు
వారగుట నిక్కము. కావుననే తెలుఁగుబాసకును సంస్కృతపుఁ
జేయూత యగత్యమని దానిసాయమును గోరిరి. తెలుఁగు
బాసను పెంపుఁజేయఁ దలఁచిన వా రట్టి సాయము నెట్టి
యిక్కట్టుననో, యెట్టిమార్పుననో కైకొనవలసి యుండ, జాల
మంది కైసదులు తెలుఁగును రూపుమాపి పనికత్తెను జేసి
సంస్కృతమును పెండ్లికూఁతురింగావించిరి. అన్ని బాసలవారును
తమతమ బాసలను పెంచుకొనుచుండ మనవారు మనబాసను
మఱచిపోయిరి. ఇప్పటివారిలో జక్కగాఁ జదివినవారునైతము
చాలనుదువులకు తెలుఁగుపలుకు లెఱుఁగరని గట్టిగాఁ జెప్పఁ
గలను. మున్ను తెలగన వగైరాలు తెలుఁగుగన్నియను గారా
బము జేయుచు దొరకిన సొమ్ములు దెచ్చిపెట్టి బొట్టుంగాటుక
దీర్చి జిలుఁగుఁ బుట్టముఁ గట్టనిచ్చి మనకుఁ జూపించినారు.
మనమిప్పుడైనను దానిని మన్నించి పంచదారను దినిపించి
పాలను ద్రావించి పెంచవలెను. రైలు, టైము, మైలు,
సబ్బు, రోజు, రకము, తరహా, తహశీలు, వగైరా, తాలూకు,
బాపతు మొదలగునవి మొదట పరాయిమాటలైనను నానా
టికి మనతెల్గువారి కందరికి బాగుగాఁ దెలియుటచే సీపలుకు
లిప్పుడిట్లే వాడుట కెంతయో తగియుండును. వీనిని మఱి
యొకరీతిని దెనుఁగునకుఁ గాని, సంస్కృతమునకుఁ గాని మార్చిన
యెడల వంకరదారిని నడచినట్లుండును. కావునఁ దెలుఁగు

వారి కందళికిఁ దెలిసిన పలుకులన్నియుఁ దెలుఁగనియే యెంచి మున్నటి పెద్దలు వారినాఁటి కెఱిగిన నుడువులను కబ్బము లందు వాడియున్నారు. ఈబాట నెఱిఁగియుండియు నిప్పటి వారు నాఁడు నూతుఁడు జడదారుల కిట్టి క్రొత్తమాటలతోఁ జెప్పుట కలుగునాయని యడుగుచున్నారు. తెలుఁగుబాస పుట్టకముందెన్నఁడో చలిగట్టు వద్దనున్న హిందీ, బెంగాలీ, తమిసులకు నూతుఁడీతెలుఁగు పద్దెములతో జెప్పుట మాత్రము బొసఁగునా? పొసగదు. ఎచ్చోటనున్నవా రచ్చోట నప్పుడు వాడెడి బాసతోఁ గతలు, పద్దెములు, పాటలు నుడువు చుందురు. కాని వెనుక నాకతజరిగినతరియందు వారుమాట లాడినబాస యేదియో తెలిసి చెప్పుటకు వీలగునా? అట్లొకా నొకడు నేర్చిచెప్పినను వినువారికిఁ దెలియునా? తెలియదు. కావున నప్పుడు వాడుకలోనున్న బాసతోఁ గైతజెప్పుట తగు నని మున్నటివారు లాతిబాసలలోని పలుకులు నెల్లఱికిఁ దెలి సినవి కబ్బములందు వాడియుందురని నానమ్మకము.

నా యీ కబ్బమునందు నానేరమిచేఁ గల్గిన తప్పులును బొరపాట్లును పలుచోట్లఁ గల్గియుండవచ్చును. తెలిసినవారు వానిని నాకుఁ దెలిపినయెడల సంతసముతో నందుకొని రెండవ కూర్పునందు సవరించుకొనియెదను.

ఈపొత్తము నచ్చుగూర్చుతఱియందు నేను చిత్తు కాపీలు చూచుటఁ గలుగనందున నచ్చుతప్పులుఁ గొన్ని పడి యున్నవి. అచ్చుఁగూర్చుటకిచ్చిన వ్రాతకాపి యొకపిల్లవాఁడు వ్రాసినదగుటచే బండిఱాలు, అరసున్నలు వ్రాసియుండలేదు.

ఇట్టి చిన్న చిన్న నెఱసులకై తెలిసినవారు నన్ను దూఱకుండు దురు గాకయని వేడుచున్నాఁడను.

నైజాంయిలాకా వరంగల్ జిల్లా మధిరతాలూకా, యిల్లూరను వీట న్నివసిల్లెడివారును, కమ్మవారును నగు మహారాజరాజశ్రీ జవ్వాజి వీరయ్యజమీందారుగారీపాత్రము నచ్చుగూర్పించుట కయ్యెడిసొమ్మంతయు నిచ్చి నాపైఁ గూర్మియుఁ దెలుఁగుగన్నియపై గారవమును జూపించి తిరమైన వాసియు వన్నెయుం గడించిరి. కావున వీరికిని, ఈపాత్రమునందలి పీఠికను వ్రాసిపంపిన శతావధానులగు శ్రీమాన్ శేషాద్రిరమణకవులకును కడుంగడుసంతసమున జోహారులం గావించుచున్నాఁడను.

వీరులపాడుగ్రామం,
నందిగామతాలూకా.
13.10-25.

ఇట్లు,
అష్టావధాని,జంగా హనుమయ్యచౌదరి.

పండితాభిప్రాయములు

సుప్రసిద్ధశతావధానులు నుభయభాషాకోవిదులు నగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు కడియం నుండి యిట్లు వ్రాయుచున్నారు.

"మీపుస్తకము (సత్యావివాహము) చేరినది. అచ్చ తెలుఁగు కవనమైనను, మృదుమధురపదభూయిష్టమై రసయుక్తమై నిర్దుష్టమై కడుంగడుఁ జక్కఁగానున్నది. మీ కింకను భగవంతుఁ డిట్టి చక్కనికబ్బములను రచించుపూనిక నభివృద్ధి పఱచి యాయురారోగ్యైశ్వర్యప్రదుఁడై యలరించుగాక!

కడియము, 22-9-25.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి,
శతావధాని."

కావ్యతీర్థబిరుదాంకితులును, ఆంధ్రబ్రహ్మాండ పురాణాది గ్రంథకర్తలునగు బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు కడపనుండి యిట్లు వ్రాయుచున్నారు.

ఆర్యవర్యా!

"భవత్ప్రేషిత సత్యావివాహమను శుద్ధాంధ్రనిర్వచన ప్రబంధము బ్రీతిమీఱంగొని యందందుఁ బఠించితిని. పద్యములు పరమహృద్యములు. పాకము శుద్ధాంధ్రమగుట ద్రాక్షాపాకమునుమించి కదళీపాకమునఁ బడినది. శైలి సలక్షణముగ నలరారుచున్నది. కొన్నికొన్ని తావుల నంది తిమ్మన్న

గారి పారిజాతాపహరణపద్యములో యివి యను భ్రమను బుట్టింపక విడువవు. వర్ణనములు శ్రుతికటువులుగాక స్వభావ మునుమించక సొగసుగ నున్నయవి. ద్వితీయాశ్వాసములోని "మగసేతసల్పి పొల్పగు" అను సీసము, దానివెంబడి దగు "సొంపునింపెడి సంకు"అను సీసము చదువునపుడు దేహము పుల కరించినది.ఇట్లే అన్ని తావుల నెత్తిచూపుట సరసముగాదు. కాన వదలితి. పద్యకావ్యములన్నఁ దలకంటకించునను మహాత్ముల కేమోకాని యేమాత్రము భాషాసేవ చేసినవారికైనను మీగ్రంథము శిరసావహింపక విడువరానిదని నొక్కి వక్కాణించెదను. ఇట్టి పరమోత్కృష్ట గ్రంథరత్నహారమును భాషాజననికిఁ గానికపెట్టి ధన్యులరైతిరి. "సమానానాముత్తమ శ్లోకోస్తు" అను శ్రుతివాక్యఫలము నొందుదురుగాక యని సత్యముగఁ గోరుచున్నాఁడను. ఎక్కువ స్వారస్యమును గ్రహించి మిక్కుటమగు చమత్కారముగ వ్రాయఁజాలని నేను మీగ్రంథరాజమునకొక్క నమస్కారముచేసి శిరసావహించి నాయాశయము విన్నవించుకొనుచున్నాఁడను. మీ కీ గ్రంథ రత్నము దిగంతవిశ్రాంత సంతత సుయశంబు చేకూరిచి సరస జన శిరోధార్యమై యసమానవిఖ్యాతి నలరారుఁగాక యని నమ్ముచున్నవాఁడను.

కడప,
1—10—25.

ఇట్లు విన్నవించు మీవిధేయుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ."

సుప్రసిద్ధ నిరుద్ధ భారతాది గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ మంగిపూడి వెంకటశర్మగారిటులు వ్రాయుచున్నారు.

"మహాశయా! తాము దయతో పంపిన సత్యావివాహము సంతోషముతో నందుకొని యచ్చటచ్చటఁ జదివితిని. అచ్చ తెలుగుపొత్తములు రచించుటయే కష్టము. నిర్వచనముగా రచించుట కష్టతరము. సత్యావివాహము శబ్దాలంకారయుక్తమయ్యును, శైలి మృదుమధురమై యలరారుచు నింత వరకుగల యచ్చతెలుఁగుగ్రంథము లన్నిటికన్న సులభగ్రాహ్యమై యొప్పుచున్నది. తామింకను ననేక గ్రంథరత్నములచే నాంధ్రభాషా యోషామణి నలంకరించి యలరించునట్లు సర్వేశ్వరు డనుగ్రహించును గాకయని కోరుచున్నాను.

18—9—1925

ఇట్లు విన్నవించు,

మం. వెం. శర్మ."

విజయాంకసాహసాద్యనేక గ్రంథకర్తయును అష్టావధానియు నగు శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు జమీందారు గారిట్లు వ్రాయుచున్నారు.

"అయ్యలారా! "సత్యావివాహ" మను నీశుద్ధాంధ్ర నిర్వచనంపు కబ్బంబు నాలుగుగ్రుక్కలును మొదటినుండి తుది వరకు నసడ్డసేయక చదివి సంతసిల్లితిని. అచ్చ తెలుఁగని నంతన నదియెఱుకలబాసయకా నెంచి చదువ విసివి విడుచు నబ్బెసము మనవాండ్రలోఁ బెక్కండ్రకుఁ గలదు. ఏలయన

మూరుమూలలనున్న మాటలతోడను సొంతముగం గూర్చిన కూరుపుమాటల కలయికతోడను బొత్తంబు ఎల్లఁబడి యుండుటచే నెఱుకపడమి లాతివారి సాయంబు కావలసి యుండెడిది. దానంజేసియే దీనిం జేసిన కైసరుడు:

'క॥ తెనుగున జేసినకబ్బము
లినుప నగలటంచు నందు రీసున నిది యా
యినుమైన మేల్మిరైనను
బెనుబత్తి నొసంగినాడఁ బెట్టుము తండ్రీ!'

అని నుడివియుండెను. ఇప్పొత్తం బట్టి గట్టిమాటలతో నిండక కమ్మచ్చునం దీసిన బంగరు తీవియంబోలె మొదటి పద్దెము మొదలు తుదిపద్దెము వఱకు నొక్కమాదిరి మాటలకూర్పుతో నొప్పుచున్నది. ఎందును నడక కుంటువడుచున్నదను పద్దెమే కానరాదయ్యె. ఏ సీసపద్దెముంగాంచిన నేదియో యొక సింగారమందు బొందుపడి యుండెను. వీని కన్నిఁటికిం గతయుఁ దగినదియై యున్నది. ఇం దచ్చటచ్చటఁ బసందు, షోకు, పేక, మున్నగుమాటలు కానవచ్చుచుండినను దఱికిందగిన చవినొసంగు మాటలుగానే నాకుఁ దోఁచుచున్నవి. ఇట్టి కబ్బంబులు పెక్కులొనరించి వీరు మననాఁటి యచ్చతెనుంగు బాస రెక్కొన సేయుదురుగాక యని మిక్కిలి కోరుచు వీరికిం గడలేని బిరుదుకిడ వేల్పుపెద్దం దద్దయు వేఁడుచున్నాఁడను.

ఏలూరు,
20—9—25.

ఇట్లు విధేయుఁడు,
రాజా. యం. భుజంగరావు."

పిఠాపురమునుండి సుప్రసిద్ధకవియగు ఉమర్ ఆలీషా కవిగారిట్లు వ్రాయుచున్నారు.

"తే॥ గీ॥ జంగమానుమయ్య సత్కవి సత్యపెండ్లి
కథను రచియించి యాంధ్రలోకమునఁ జెల్లు
బాసకెంతయు వన్నెయువాసిఁ దెచ్చె
నిచ్చలు చదివి కోవిదుల్ మెచ్చునట్లు.

చం॥ సురుచిరభావసంపదలుసొంపులు నింపుదెలుంగుబాసకుఁ
మెఱుఁగులు దెచ్చువర్ణనలు మేలగుశైలి రసప్రపూర్ణమై
పరగు కథాచమత్కృతి ప్రభావము నచ్చునఁబోసినట్లు సుం
దరతరమైవెలార్చును సతంబును సత్యవివాహకావ్యముఁ.

పిఠాపురము,
19—9—25.

ఇట్లు,
ఉమర్ ఆలీషా."

శ్రీ శ్రీపిఠాపుర మహారాజావారి యాస్థాన విద్వత్కవులును, శతావధానులు నగు ఓలేటి వేంకటరామ శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

"అయ్యా, మీరనిపిన కబ్బము (సత్యావివాహము) చేరినది. అందందుఁ జదివిచూచితిని. అచ్చతెలుఁగుంగయితయందు మీరొనర్చిన యలవునకు మిగుల నలరితిని. పద్దెములు ముద్దుగనే యున్నవి. కాని మీరీకబ్బము కూర్పన నెల్లయెడలఁ దొల్లిఁటి తెరవుల బట్టి యరిగియు నన్నిచోటుల నఱసున్నలను గొన్నితావుల బండిఱాలను విడిచివైచుటకు గతం బెఱుకపడదయ్యె.

ఓలేటి వేంకటరామశాస్త్రి."

అవధానకంఠీరవేత్యాది బిరుదాంకితులును శతావధానులు నగు బ్రహ్మశ్రీ ప్రతాప వేంకటేశ్వరకవిగా రిట్లు వ్రాయుచున్నారు.

చం॥ జిలిబిలిపల్కులన్ సుకవి శేఖరు లెవ్వరి పూర్వమల్లి ర
ట్టులె రసవంతమౌగతిగఁడుంగడు హృద్యముగాఁగ నచ్చుపున్
వెలుగున సత్యపెండిలి సుధీనుతులెల్లరుమెచ్చ వ్రాసి యాం
ధ్రుల కుపకారమున్ సలుపనో త్తె హనుమ్మయప్రాజ్ఞపుంగవా.

ఉ॥ దంపుడుపాటలం గుకవితండము నిత్యము పెక్కుపొత్తముల్
పొంపిరివో రచింప ఫలమున్ సమకూరునె యాంధ్రికిన్ సుధీ
సంపదఁగూర్పఁగాఁబడిన సత్యవివాహమె చాలు నారయన్
గంపెడుగుల్కఱాల్ గలుగుకన్న సురత్నమొకండు చాలదే.

బెజవాడ,
25-10-25.

ఇట్లు విధేయుడు,
ప్రతాప వేంకటేశ్వరకవి.

ఉ॥ అచ్చుపుఁదేనెసోన ననయంబును వీనులవిందు సేయుచున్
హెచ్చిన నుంవిపోకడల నెంతయుఁగబ్బములెల్లవారికిం బె
న్మెచ్చుల నొందఁజాలియును మేటిగొనమ్ముల కెక్కమిన మీ
యచ్చతెలుంగుకబ్బమునకచ్చెరువున్ మతిఁదోసమొందితిన్.

ఉ॥ అచ్చతెలుంగుబాసయనయన్ గడుఁగొద్దిగ యాదుఁబద్దెముల్
మచ్చున కల్లగానగును, మానుగ నింతటి పెద్దకబ్బమున్
నచ్చెడునూడ్కి వ్రాయనగునా కడుదిట్టతనమ్ము లేక, యా
లచ్చిమగండుపేర్మిదొరలన్ గయితన్ పెనముంబొనర్చితన్.

గుడివాడ,
26-10-25.

ఇట్లు,
జంధ్యాల శివన్న శాస్త్రి.

శ్రీ ర స్తు.

మ. రా. రా. శ్రీ జవ్వాజి వీరయ్యజమీందారు గారిం
గూర్చిన బహూకృతి.

పంచరత్నములు

సీ॥ ప్రథితమైతగు నిజాం ♦ రాష్ట్రమందుఁజెలంగు
నిర్మలాంచితపూత ♦ నీర వైర,
తత్సరిత్పశ్చిమ ♦ తటమునరాజిల్లు
నెల్లూరు నాఁగ పే ♦ రెనయునూరు
గణుతిగాఁ జెదరందు ♦ గాంభీర్యసచ్ఛౌర్య
కలితులై తగువారు ♦ కమ్మవారు
వారలం బటిలో జ ♦ వాజి నర్సయగారి
సుతుఁడు ప్రఖ్యాతధీ♦యుతుఁడు హితుఁడు

గీ॥ వీరయాభిధధర్మసం ♦ చారుఁడపరు
రంగయాభిఖ్య వేంకట ♦ రామయాఖ్య
సోదరులు భీమపార్థుల ♦ ట్లావరమునఁ
గొలువ సత్యావిభుఁడు వీరి ♦ నెలమిఁబ్రోచు.

శా॥ కంబై యాదిమభిక్షుపాదకటకాం♦కంబై సముద్యన్మృగాం
కంబై పీత సుధాపయోధిగత పం♦కంబై హసత్పుండరీ
కంబై స్వచ్ఛజల పరిపూరిత తటా♦కంబై చలద్దేవలో
కంబై యొప్పు జవాజి వీరయ యశో♦కంబిత్రిలోకంబులన్.

ఉ॥ ఒక్కటజర్మ మొందిమరి • యొక్కటమాంసమునొందియొక వే
ఱొక్కటసెమ్ములొందితగ • నొక్కటఁబ్రాణములొందిపుట్టితా
నొక్కఁటబాలసుక్షఫలము • లొక్కటఁగైకొనెఁ బొత్తుబిడ్డడే
దిక్కనబోవునర్థియని • తీసి భరించితి వీరయాహ్వయా!

చ॥ అడిగినదిచ్చునో మొగము • నల్లనవాల్చు నొకొంతయిచ్చిన
న్నిడుమల బెట్టునోయనుచు • నెవ్వని వేఁడఁగ బుద్ధిపోక నే
దడఁబడుచుండఁగావ్యముప్ర • థాజనసీయకముద్రణవ్యయం
బిడి యెదనేనటంచను ప • రేంగితవేదిని నిన్ నుతించెదన్.

సీ॥ ఎందాక నిభమహా • హీనకూర్మవరాహ
వాహమై యిద్ధాత్రి • వరలుచుండు
నెందాక దిననాయ • కేందుతారాయుక్తి
నభ్రమండలముఁ జె • న్నారుచుండు
నెందాక రజితాద్రి • హిమరుక్కిరటుండు
గిరిజాసమేతుఁడై • పరగుచుండు
నెందాకఁ గమలాక్షుఁ • డిందిరాంగనతో సు
ధాబ్ధివీచికల నుయ్యాల లూగు

గీ॥ నెలమినందాకఁ గవితయన్ • దలిరుఁబోణి
నీయశోగానమును జేయ • నెగడుమయ్య
కూర్మకులచంద్ర దాతృతా • గుణబలీంద్ర
సారగుణధుర్య జవ్వాజి • వీరయార్య!

ఇట్లు విధేయుడు,

అష్టావధాని, జంగా హనుమయ్యచౌదరి,

వీరులపాడు.



శ్రీరస్తు.

శుద్ధాంధ్ర నిర్వచన

సత్యావివాహము.

ప్రథమాశ్వాసము.



చ॥ సిరియునునీలయుఁ బుడమి చేరి కదుఁ దమిహజ్జలొత్తి క
ప్పురవిడెమిచ్చి వీవనల బుత్తడిగాజులు గల్లుగల్లనఁ
గరమరుదార వీవ బెనుగారవ మొప్పఁగ బుజ్జగించుచుఁ
బెరిమనుగోర్కులఁ దనుపు వెన్నుడు మాకిడుగాతసాయముల్

సీ॥ చిలుకబెట్టినవాడు జిలుకమెట్టినవాడు
దయ్యంబుమగడునై తనరుచుండ
దమ్మిగొట్టినవాడు దమ్మిబుట్టినవాడు
సైదోడు గొడుకునై జానుమీర
బుడమిబట్టినవాడు బుడమిజుట్టినవాడు
సెజ్జయు దండ్రియై చెన్నుమిగుల
వేలుపుఁమూకయు వేలుపుఁవాకయు
బంటులై పట్టియై పరగుచుండ

నెవ్వలనువ్రిచ్చి కోరినబువ్వ నిచ్చి
చివ్వలనుబుచ్చి పున్నెముల్ ద్రివ్వి తెచ్చి
యెవ్వరికి గల్మి నిచ్చి మన్నించులచ్చి
ఆపువ్వనువచ్చి మాయింట మెచ్చు మెచ్చి.

శా॥ వెన్నుండమ్ముగ మేల్మిగట్టువిలుగా బెన్నాపతే డల్లెగా
మన్నుంజేడియ తేరుగాదొలినుడుల్ ప్రమాస్వట్టుగుఱ్ఱాలుగా
జెన్నారంబొనరించి జోదుషయివాసిఁ మూడుప్రోల్గ్రేర్చి వెం
పెన్నంగా జగమేలుమేటి యిడ లేడే మాకు మేల్లన్నియుఁ.

సీ॥ పాపరాతోడపులు భస్సుభస్సుమనంగ
లెస్సయౌతత్తడి బుస్సుమనగ
పుదురక్కపేరులు రుటరుటలాడంగ
దాల్చినతోల్తటాతటయనంగ
బొమ్మదేవరతలల్ బొగ్గుబొగ్గురనంగ
చేతిలేడియు చెంగుచెంగుమనగ
కొమ్మయెక్కెడితేజి గోండ్రుగోండ్రుమనంగ
కెరలికుఱ్ఱండు ఘీఘీయనంగ

నప్పటప్పటికులికెడు నొప్పులాడి
కౌగిలింతలకలరుచు గరము బెరిమ
తోడ నోదార్చు తేడు బల్ వేడుకలర
నిచ్చుగాపుత మాకోర్కెలిచ్చు మెచ్చి.

గీ॥ పెద్దపొట్టవాని జేర్మిగాంచినదాని
మొదలిదాని గోర్కెలాదవుదాని

మించుగొండపట్టి మనుచుమీ యని పట్టి
కొలుచువాడ నెపుడు వలచువాడ.

ఉ॥ బంగరుబొజ్జవాఁడు గడుబాళిజగంబుల గన్నవాడు బ
ల్కుంగనియైనవాడునుడికుల్కుమిటారిమగండుగొల్చువా
రిం గడుబ్రోచువాడు బళిరేయన జెన్నగువాఁడు బత్రికిన్
లొంగెడువాడు నాకయితలో దొసగు ల్పడకుండజేయుతన్

సీ॥ తెలిదమ్మివిరియె క్రొంవళుకుసింగపుబీట
యరిదిరాయంచ యింపైనతేజి
రతనాలగనిబోలు రతితోడికోడలు
నలరుకల్మలబోటి యనుగుటత్త
యింపారుచిల్క చెల్వంపుసంగడికత్తె
తుంటవిల్దాల్పు ముద్దులమఱంది
సింగారపుంబువ్వ చిన్నిజేజేబువ్వ
బంగారుకిన్నెర పలుకుదోడు

గొనబుకైతయు బాటయుగుబ్బచనులు
విద్దెలన్నియుమేనుగా వెలయుమగువ
నలువప్రియాలు కనికరంబలరుచూడ్కి
నిండువేడుక నామీఁద నెరపుగాక.

సీ॥ వలిగట్టుమిన్న యెవ్వానిమన్మండని
తొడలపైజేర్చి ముద్దిడుసతంబు
జింకతాల్పుటెమేని చిలుచెయ్వులనుగాంచి
యుబ్బితబ్బిబ్బగుచుండునెపుడు

గుట్టరాచూలేని కోర్కులునిండార
గట్టంతయుండ్రిముల్ కడగిచేయు
తబిసితేడెవనితో దపలిపల్కుచుబోవ
నన్ని పాత్రములనింపార వ్రాసె

కందునకు దోడబుట్టి చెన్నందు జెట్టి
యితవులకుబాదు నెలుకపై నెక్కుజోదు
పున్నెములపంట గొనములబూనువంట
యెవ్వ డవ్వానకయ్య నే నెంతు మదిని.

గీ॥ మొదల రామునికత బొత్తముగనొనర్చి
కైసరులకందరికి దారి గనుపరచిన
కలుగుకాన్పునిరాబారి గట్టితనము
నెవదలంచెద గడుబత్తి గుదురుపరచి.

ఉ॥ మున్ను తెలుంగుకబ్బములు బొల్పుగజేసిపొగడ్తగన్న య
నన్నయభట్టు దిక్కనను నాచనసోముని రంగనాథు బో
తన్నను రామభూషణుని నచ్చతెలుంగునుగూర్చినట్టి తె
ల్గన్నను దిమ్మనన్ దలతు నందము కైతను జిందువందగ॥

సీ॥ రెండుబాసల గైత గొండాడజెప్పిన
తిరుపతి వేంకటేశ్వరుల మెచ్చి
చులకనౌక్రొందారి బలు పొత్తములుజేయు
వీరేశలింగము సారెదలచి
తెనుగురామాయణంబును నేర్పుమైగూర్చు
వావిలికొలను సుబ్బారావునెంచి.

బ్రహ్మాండము తెనుంగుబాస గావించిన
జనిమంచి శేషాద్రి శర్మ కెరగి

శబ్దరత్నాకరము జేయు జాణగొల్చి
త్రిపురనేని రామస్వామి దిట్టబొగడి
మరియు తక్కినయట్టి కైసరులవేడు
వాడ బాసకు మేల్సేయువారలగుట.

గీ॥ చిలువసామికైన దలవంపుగలిగించు
పలుకులందు దేనె జిలుకుచుండు
వాని నొజ్జ పడలి వైకుంఠశాస్త్రిని
నామదింగుదుర్తు ననువుమీర.

సీ॥ ఎటకేనిబోయి నేనించుకసేపున్న
నరయు జుట్టాలయిండ్లన్ని దిరిగి
చిన్నతనంబుచే జెడువెచ్చమొనరింప
వలదని చెప్పు నవ్వారిగాగ
గూళలతో గూడుకొని దోసములొనర్ప
వినజెప్పజెప్పించె విసిగిగొణిగె
పెరుగు నెయ్యంబప్పు వరిబువ్వతో బెంచె
బిట్టుసన్నపుసేలు గట్టనిచ్చె

నిట్టిమాతల్లి లక్ష్మమ్మ నితవుమీరు
దట్టపుగొనంబుగల్గు మాతండ్రియైన
శేషయనుగొల్చి బత్తితో జెలగిమ్రొక్కు
లిడుదు వారల యప్పులో బడకయుండ.

క॥ అనివేల్పుల వేల్పుల కీ
డనదగువారలను గొల్చి యల వంగడముఁ
వినుపింతు గూర్మితోడఁ
వినుడని వినువారి మొదల వేడ్కొని వేడ్కఁ

కవివంశానుక్రమణిక.

గీ॥ ఇల దెలుగుసీమ బెజవాడ గలదు దాని
కెంచ బడమరగా నిర్వదేనుమైళ్ల
నుండు వీరులపాడన నొప్పుపల్లె
యందు గలిగిన కొలముల నరసిచూడ.

సీ॥ తెంపునుబెంపు రాణింప జాగముగల్గి
యెమ్మె నొప్పెడువారు కమ్మవారు
క్రిమ్మహుమ్మనుచు బింకమ్ము జూపెడివారి
గుర్రిమ్మగల్గినవారు కమ్మవారు
బూతులాడుట సత్రిజాతరల్ సేయుట
కలనెరుంగనివారు కమ్మవారు
మగువలు మగవాండ్రు తగుపాటుచదివి చ
క్కఁగబల్కఁగలవారు కమ్మవారు
కంతుని బెడంగుగలవారు కమ్మవారు
కచ్చిరీని జంకనివారు కమ్మవారు
కబ్బములుచెప్పగలవారు కమ్మవారు
కడిది నాజూకు గలవారు కమ్మవారు.

క॥ రంగుగ నాపెన్నమ్మల
వంగడమున మిగుల వాసి వన్నె బెలంగఁ

ప్రథమాశ్వాసము

జంగావా రలరుదు రు
ప్పొంగి జగంబెల్ల యసము పొరలుచునుండన్

క॥ ఆకొలమునందు గలిగెన్
రాకొలమునబుట్టినట్టి రాముని బోలెన్
చేకువగల్గినవాడై
శ్రీకృష్ణయ జగముఁద్ధిరేయని పొగడన్.

సీ॥ చనుబాలొసంగు నాతిని గూలిచినటొంపు
గొల్ల చెల్వల గూడికొన్న కంపు
బలుజరాసంధుదాడులకు బారినచొప్పు
చెలుల చీరలను దొంగిలినతప్పు
కదుపుల నడవిలోగలయగాచిన నెవ్వ
మేనత్తతోగూడి మెలగురవ్వ
యొరులకుండలలోని పెరుగుద్రావినరట్టు
చలిదిబువ్వలు దినవలయుకట్టు

వీడుకొనియెను కృష్ణుండు వేడ్కమీర
నెసకమెసగెడు గొనములకెల్లనెల్ల
అసదులకుపెట్టు యసములకాటపట్టు
నైనకృష్ణయ్య నా బువియందుబుట్టె.

క॥ మెప్పుగ నాతడు కాంచెను
గొప్పగొనంబులుగలట్టి కొడుకున్ బుదుల
ప్పప్పా యెంతటి వాడను
నప్పయబున్నె ములతిట్ట నను వగుడిట్టన్.

క॥ చెలువగు గొడుకు లతనికిఁ
జెలగిరి సుబ్బయ్య మరియు శేషయ నాగ
య్యలు నాగ మువురు తొలిప
ల్కులు మూడును మున్ను నల్వకుంగల్గినటుల్.

క॥ వడముడివలె సత్త్వమయును
విడిముడియును గల్గి యశము వెదజల్లితగన్
పుడుకుఁ బ్రమానన చాగం
బడరన్ సుబ్బయ్య జగము లౌరాయనగన్.

గీ॥ అందు నాగయ్యగాంచె సంగయ్య వెంక
టప్పయలు నాగ దగువారినొప్పు మిగుల
సీగి బత్తి పెరిమలకు నిమ్ము లనగ
నుల్లసిలిమానికములు నాజెల్లువారి.

మ॥ అల శేషయ్యదనర్చెబుస్నెముల పోల్వైనెమ్మదిన్గల్గియెం
దలుకన్మాట యెరుంగకే కలిమికింపౌచాగమున్ బెంపున
న్నలమన్ మారటలచ్చినా దనరులక్ష్మమ్మన్ గడుం జేర్మి జెం
డిలిరైయె జానకిలక్ష్మినర్సమల నెంతే చాయమ్మాంబన్ గనన్.

క॥ అమ్మువ్వురు నెలతలకున్
దమ్ముడ హనుమయ్య యనగ దనరినవాడున్
గమ్మని తెలుగున బలు క
బ్బమ్ములు నుడివితిని లేత పరువములోనన్.

గీ॥ తెలగనయు దిమ్మనయు నచ్చ తెలుగుగార్చి
గొప్పతనమొందిరని నేను గూర్చుటరయ

కడలి దూకిన యనుమని గాంచి యొక్క
కోతియును దూకి పడినట్టి రీతిగాదె.

క॥ చెలువుడు కృష్ణుడు తలపఁగ
చెలియో కన్గొనగ సత్య జిలిబిలి తెలుగుం
బలుకులు కూర్చెదునవి బ
త్తులకుఁగ జదువులకు నెలమిదోపదె యిందుఁగ.

గీ॥ సత్యపెండ్లినిపుడు చక్కనచ్చ తెనుంగు
బాసతోడనేను బల్కువాడ
గాన దీని ముత్తిగాంచంగ మదిగోరి
యింపుమీర వినుతు సెవని కనిన.

క॥ అనదల గాచెడి వానికి
మొనగానికి గొల్లబోంట్ల ముద్దుల మురిపిం
చినవానికి జగములయం
దెనయెవ్వడులేని వాని కీసరు చెలికిఁగ.

క॥ దంటయయి నల్వగుఱ్ఱపు
నంటుల దన పొట్టయందునన్ జేర్చిన యా
తుంటవిల్తుతండ్రికి గడ
కంటఁగ గనికరము గురియు కరివేల్పునకుఁగ.

క॥ మఱ్ఱాకుమీదబండిన
కుఱ్ఱనికిఁగ వేల్పులెల్లగొలుపందగు నా
కఱ్ఱిచెలికాని కొజ్జకు
గుఱ్ఱలబ్రతికించి యిచ్చుగోనములగనికిఁగ.

క. పాలకడలి బాముపయిన్
జాలగ నిదురించునట్టి జగజెట్టికి మిన్
జాలడుగు దమ్మిబుట్టిన
పోలుపగారాని పున్నెపుం బ్రోవునకున్

క॥ పక్కాలరాయని దమితో
నెక్కానజేరునకు లచ్చి యిల్లాలుగ బెం
పెక్కిన గేస్తున కుదుటున్
రక్కసి హాటువుల జెండు రంగరాజునకున్.

క థా ప్రా రం భ ము .

గీ॥ కాన్కగా నే నొనర్చెడి కతకు మొదల
దెట్టుఁ నిన నిరాబారిదిట్ట లంద
రొక్కచోగూడి కతకానిచక్కజూచి
పెరిమ బత్తియు దవ్రులు ముప్పిరిగొనంగ.

క॥ ఇట్టనిరి సత్య నెటజే
పట్టెను వెన్నుండు దానివా రెవరు కొలం
బెట్టిది ప్రోలెయ్యదియో
గట్టిగ హాకెరుగ జెప్పు కతవరుస మెయిన్.

గీ॥ వింతయైనయట్టి వెన్ను నికతలన్ని
విసుగురాదుసూవె విన్నకొలది
కప్పురంపు బెట్టె విప్పినరీతిగా
మెప్పులుప్పతిల్లు ముప్పుహప్ప.

గీ॥ అనిన నతడు పరాశరుం డనెడు తబిసి
కొడుకుహజ్జల నెదలోన గుదురుపరచి

వెన్నునిపలంచి ముక్కంటికెన్ని వేడి
వెలుగునకు మ్రొక్కి యిట్లని పలుకదొడగె.

చ॥ పుడమి నెలంతకుత్తుకను బొల్పగు ముత్తెపుబేరులోన నే
పడరెడు మేరువో యనగ నారయ ముత్తిదుప్రోళ్ళయందు చే
ర్వడసియు నాకసంబలము పైడి హొరంగు దురంగలించు క
ట్టడముల చేత నింపెసగుటన్ దగు ద్వారక జెప్ప నెంతయున్

సీ॥ పూవులా ముత్యాల క్రోవలా రతనాల
ప్రోవులా యేవాడబోల్పసంగు
తేరులా వెలిమావు బారులా పెనురాచ
దారులా కడుజెరు సౌరు నెరపు
జెట్టులా బంగారు కొట్టులా మగరాల
చట్టులా పట్టు లే దెట్టుగన్న
జింకలా చిల్క గోర్వంకలా పన్నీటి
చింకలా యేవంక జెలువుసూపు

తేటులా ముద్దుకోయిలపాటలా చో
కాటమై వెల్గు పూవులతోటలందు
కోటలా పేటలా కడువాటమాట
వీటిగోటెన్న మిన్న యీవీటికన్న.

సీ॥ కోటచుట్టు నగడ్త లోటుపాటును లేక
పాటిల్లుపాల మున్నీటిదెగడి
అంది చందురుని కందుందజేయగ బొంట్ల
కెందు వీగు మేడ బిందమొప్పు

నెన్న మొన్నటిచిన్న గున్న యేనుగువెన్ను
దన్నుమిన్నేటి పెంపమ్మఁబ్బ
తలపుతో నుదుటు జెంకలతోడ నలికరు
నలితో జఁముసల్పు వాసనములు

తీవలో ముత్తెకొ్రవలో తియ్యగున్న
మావులోతమ్మి బావులఁదీపులేమొ
నా వెలుగుచున్న యాటల నాతిమిన్న
గములు పాలుపందు నందు సింగార మూర.

మ॥ తొలిపల్కుల్ నలువొందగాజదివి తోడ్తో తెల్గుతో నంతయ
బోలుపాసట్టరిగింతు రప్పుడమివేల్పుల్ వారలఁ జెప్ప
నలువఁ వేలుపుటొజ్జబెంజలువ నెన్నంబోలునే సాటిగా
దలపంగా ముదివాండ్రుపల్కుగమిలో దార్ఘ్యా నగానం

క॥ మెచ్చురురాచకోలఁబును
వచ్చిన గొడ్డంటిజోదు వడి మీరెడు నా
చిచ్చరకంటిని నైనను
దచ్చనలాడెదరు పుడిమిదాలుపు లచటన్.

ఉ॥ అక్కట నేస్తకాడు జగమంతటవిచ్చుము నెత్తుచుండగా
రొక్కపుతేడు వద్దనడు రోవెలదింబలె నెంతగూర్చినన్
గక్కసమైనయాబ్రతుకుకాల్ప నోకోయనియూసడింతు,
పెక్కిన జేరసారములు నీగియు సొమ్ముసుగల్గికోపుఁట

గీ. అడుగుపట్టువు లచట జెన్నారుచుండ్రు
గింజయును డబ్బు తమచేతిక్రింద చాల్చు

పాత్రలనిండ నుండగా జీతగాండ్రె
మన్పి చుట్టాల కితవుల కనిపి తనిపి.

సీ॥ ఆరెండునన చెంగ్లకీ రెంటికిని జేర
మేమి తేఁడాయె బి యెమ్మెలాడి
యీరెంటిపై వ్రేయు మా రెండు తమ్ముల
బట్టిన గంటుకావలయునెవ్వ
నాకంతజెప్పెడినో కాని వహ్వారే
ముద్దులూరెడిసుమీ పువ్వుబోణి
యెంతలాడగనేల పుంతజొచ్చినవెన్క
నెదదగుల్కొనువాని నదిమియడుగు

గీ॥ మనుచు నీరీతిపూలమ్ము నన్నికడల
నెలతుకలతోడ నవ్వుచు నిండుజవ్వ
నంపు నెరజాణలాడు చెల్వంపుబల్కు
లింపులనునింపు వినువారి కెప్పుడందు.

చ॥ వెలవెలబారునట్టితరి వెల్లిదరింపగు పువ్వుదోటలన్
మెలగినపిల్లగాలి యటమేసినతావుల నెల్ల వీటి క్రొం
దళుకు పసిండిమేడల యడాయదమై నిదురించునట్టి రా
చెలియల మోములందునిచి చెచ్చెర మేల్కొనజేయునచ్చటన్

చ॥ చదివినవారియిండ్లను వసారల గట్టిన పంజరంబులన్
బొదలెడు పెంపుడుంజిలుక బోదలుజెప్పెడి నైతలోచవుల్
మదిదనియింపవేరికి బలా తొలిపల్కులహజ్జ లెట్టులన్
జదువ నెరింగెనో కయితజాలెటు లబ్బెసమయ్యెనో కదా.

క॥ ఆపీటికిగా పైతో
డ్డో వేల్పుంజాల్పునల్ప దోడ్పడుపాళ్ళిపై
పాళ్ళివేల్పుంగవిఁరా పై
యావెన్నుండోప్పు బత్తి కంపెడుతోపై.

సీ॥ ఒకవంక బలుడు సాత్యకి బరావరింప
నొకకేళ్ళిప గదసాంబులొదిగియుండ
నొకచాయ దనచుట్ట లుబ్బుమీరగగొల్వ
నొకతట్టువెలవెలందుకలు బాడ
నొకదెస కైసరు లూని కబ్బముజెప్ప
నొకజాడ పెనుప్రోఢ లుబ్బియాడ
నొకప్రక్క జెట్టీలు హునరు దెబ్బలుజూప
నొకట మంతురులేమొ యుగ్గడింప
నెల్లరికి నింపొసంగుచు నితనికంటె
కొలువపగువాడు పెరవాడు గలుగడెందు
ననుచు గొండాడ నాకల్మి యన్ను గూడి
జగము గాపాడుచుండు నాసొగసుకాడు.

సీ॥ కఱకరిగాడు దగ్గఱజేరువారల
కురక కఱవు దీర నొసగుగాని
పిఱికితనము లేదు బిరుదురక్కసిజెట్ల
విఱిచి నేలకుబట్టి చఱచుగాని
మొఱకుతురకగాడు విఱివియా చులుకుతో
నెరపల్కు లెత్తరిజరుపుగాని
యెఱిగినవారల మఱచి పోవదు పరా
మరికచే మురువు గన్పరచు గాని

మఱియఁజేయు బదార్వ్వలగరిత లున్న
యిరవులం దరమఱలేక సరుత్తఱిమ
నఱముకొని మొఱసెడి కనికరముతోడ
గానములకునెల్ల నెల్లయై తనరు నతఁడు.

క॥ జగములన్నిటి నేలెడి
మగవాఁ డప్పీటి గాఁప మనియెడివారిన్
వగపున్ నెవ్వయు రవ్వయు
తగులాటము లోటుపాటు దగులునె యెందున్.

క॥ అచ్చట సత్త్రాజిత్తను
పొచ్చెము పొరయింతలేని పున్నెపుఁగని పే
రెచ్చుగ గాపురముండున్
మచ్చింతయులేక రాచమరియాదలలోన్.

చ॥ పెరిమను జవ్వనంబున బెండిలియైన నెలంతయుం దతం
డరుదుగఁగాంచెఁగూతుననయారెయటంచు నారుల్ కరంబున
బ్బురపడి చూచుచక్కఁదనము న్గొనము న్గలదాని నెందునున్
సరిగనరానిదాని బువి సత్యయనన్ జెలువొందు బిత్తరిన్.

వ॥ తిరమగు క్రొమ్మెఱుంగుఁగడిదేరినమాటలు నేర్చిపల్కు బం
గరునునుకీలుబొమ్మ యొడికంబగు మేన్గల పూవుఁదీవ యొ
త్తరి పసదగ్గిపోని వెలిదామరపూవులఁ చెండు సానపై
నారసినమానికంబు చెలి యొప్పుల నేమని విప్పిచెప్పుదున్.

క॥ అమ్మగువ తండ్రియెప్పుడు
నిమ్మున కదనునకువచ్చు నెల్లరకున్ బో

నమ్మొసగి తమ్ములమ్మిడి
నెమ్మదితో గొల్చువారి సెలవులకనుపన్.

సీ॥ కొమ్ములగాంచిన గుర్రమ్ము నేమోయని
జడుపుగల్గించును పుడుకుదోడుకు
కావలివాండ్రిట బోవనీయరుగాన
వితయూదలంపగా వేల్పుజెట్టు
పిసినిగొట్టులయుండ్ల వెస నంటుకొనియుంట
జెందరా దెవ్వారు సిరివెలంది
జేజేల తేని బాసియయుండ టటుగాన
దూరమేనికిని జేజేరతనము

నీతడే వేల్పురామొదవీగిచెట్టు
నితడె మాపాలిటికి సిరి యీగిరతన
మనుచు పుడమినిగల బీద లలముకొనగ
దనరు సత్రాజిత్తుండు నిద్దా యసమున.

క॥ ఈరీతి నుండగా వన
చేరొక్కంజేమిలేక చెల్లిన నత డె
వ్వారిని మన్ననసేయగ
నేరక నివ్వటీలు సెవ్వ నెవ్వగదోపన్.

గీ॥ తలచె నిట్లు మదిని కలవానిచెడుచెయ్వు
లైన తెలివిగలవియ్యె తనర్పు
లేనివాడుపుడమి లేనివాడనుమాట
నిచ్చునెంచి చూడ నిచ్చలంబు.

చ॥ కావున తమ్మికొమ్మ చెలికానిని గూరిచి కొల్చి తక్కువై
పోవనిమేటిసొమ్ముగని బొందెదగాక యటంచునెంచి యా
లావరిచానకున్ మురువులన్ పురిపించెడు ముద్దుబిడ్డకున్
దీవనలిచ్చి యిల్లకలె తెంపును బెంపుకలంపు నింపగన్.

గీ॥ కదలి చనిచని గండుతుమ్మెదలు బొదలి
రొదలుజేసెడి చలువపూపొదలుగలిగి
మదికి నింపొదవించు గమ్మనగు తావి
రా నిరాబాధలుండెడి కోనలోన:

సీ॥ మువ్వన్నె మెకముల ముత్తైదువలపిండు
పసులదూడలకు పాలొసగుచుండ
జవ్వాజిపిల్లుల పువ్వుబోడులు కూర్మి
నెలుకకూటువులతో నెలమినాడ
మెకపురేడులపిల్ల లేకసక్కెములతోడ
జింకబోదలగూడి చెలిమిజేయ
తోడేళ్ళగుంపు సంతోసంబు గనికరం
బెనయంగ మేకల ననగిపెనగ

పులుగురేడులు పాములు గలసి మెలసి
తద్దయును గౌరవంబున దనరుచుండు
తబిసియిరవౌకదాని సత్రాజితుండు
గాంచి యిది మంచిచోటని యెంచె నెడద.

చ॥ వెస నటనిల్చి పూన్కిసరవింగన నొక్కట గొల్చుచుండె నా
కసమున వెల్గుమానికము గార్కొనుచీకటిపీల్పు మ్రొక్కినన్

చ॥ కావున తమ్మికొమ్మ చెలికానిని గూరిచి కొల్చి తక్కువై
పోవనిమేటిసొమ్ముగని బొందెదగాక యటంచు నెంచి యా
లావరిచానకుఁ మురువులఁ పురిపించెడు ముద్దుబిడ్డకుఁ
దీవనలిచ్చి యిల్లకలె తెంపును బెంపుకలంపు నింపగఁ.

గీ॥ కదలి పనిపని గండుతుమ్మెదలు బొదలి
రొదలుజేసెడి పలుపూపొదలుగలిగి
మడికి నింపొదవించు గమ్మనగు తావి
రా నిరాబాధలుం డెడి కోనలోన:

సీ॥ మువ్వన్నె మేకములఁ ముత్తైదువలపిండు
పసులఁదూడలకు పాలొసగుచుండ
జవ్వాజిపిల్లుల పువ్వుబోడులు కూర్మి
నెలుకకూటువులతో నెలమినాడ
మెకపురేడులఁపిల్ల లేకసక్కెములతోడ
జింకబోదలగూడి చెలిమిజేయ
తోడేళ్ళగుంపు సంతోసంబు గనికరం
బెనయంగ మేకల ననగిపెనగ

పులుగురేడులు పాములు గలఁసి మెలఁసి
తద్దయును గౌరవంబున దనరుచుండు
తబిసియిరవౌకదాని సత్రాజితుండు
గాంచి యిది మంచిచోటని యెంచె నెడద.

చ॥ వెస నటనిల్చి పూన్కిసరవింగన నొక్కట గొల్చుచుండె నా
కసమున వెల్గుమానికము గార్కొనుచీకటిపీల్పు మ్రొక్కినన్

వేయిచేతులుగల్గి వెల్గుచుండు నెవాడు
ఎవ్వాడు బలుకోర్కె లిచ్చువాడు
ముక్కంటివిలపలిచక్కికన్నె వ్వాడు
యెవ్వాడుసోకుల నేర్చువాడు

పండుగుల బాముచే బట్టుబడెడువాడు
నరయ తొలిపల్కులకు బెట్టైనవాడు
సుకము లందరి కీయగా జూచువాడు
ఎవ్వ డవ్వాడు నాకోర్కెలిచ్చుగాక.

గీ॥ పగలుగావించువాడు సోకుగమిసూడు
దొసగు చీకటివేటాడు దొడ్డరేదు
నన్నుమన్నించు కోరికలన్నినించు
ననుచు పలువుంతలను వేడుకొనినయంత.

గీ॥ తమ్మి చెలిసంగడీడు సత్రాజితునకు
కనికరమున శమంతకంబనెడు గొప్ప
మానికము నింతవెలయనరాని దాని
దీసికొని వచ్చి చూపి యీతీరుపలికె.

గీ॥ దొరక దియ్యది జేజేలదొరకునైన
కడలియల్లునికైన ముక్కంటికైన
గట్లనిలచిల్వరాతలకట్లయందు
బుట్ట దిది యున్న నెవ్వయువట్టు లేదు.

సీ॥ ఇదియున్న వారల కిచ్చుబంగారంపు
నాడెముల్ రోజుకు నాల్గుపుట్లు

ఇదియున్న వారల కిచ్చు సుకంబు ల
వ్యారిగా వారల వారలకును
ఇదియున్న వారల కిచ్చు యసంబుల
పండు విన్మను చుక్క లుండువరకు
ఇవియున్న వారల కిచ్చును బిడ్డల
మనుషుల నిక జాలు ననెడువరకు

పోసగ దలదాల్చి యోలగంబునకు జనిన
మంచిచెడుగుల నేరి చూపించి తగిన
దారినడిపించు దోసగు లెంతయు నణంచు
దీని కెనగాదు వేల్పురాహూనికంబు.

క॥ ఇది తలదాల్చిన వాతడు
గదుముఁ జీకటులగుంపు గార్కొను వానిఁ
బదితలలవాని బలగము
పదితేరులవానిపట్టి పడగొట్టినటుల్.

సీ॥ ఒకటవాకిలియంచు నొప్పైనగోడ కెం
తయు మోము నొవ్వగా పాపుచుండు
రొకవంక పెద్దనీటి కొలంకువని యెంచి
బట్టపై జెక్కి కొల్మెట్టుచుండు
రొకచోట గద్దెయం చొగి గూరుచుండ సం
బరముతో జని క్రిందబడుచునుండు
రొకచెంత వెలజంతలుండిరంచు కవుంగి
లించి సిగ్గున దలవంచుచుండు

రీ శమంతకమానికం బెవని యింట
నుండునో వానియింట యేపొందు పోక
నైన జదువరులైన రేండ్లైన గాని
దీని గొనియాడ జిహ్వలకేని తరమె.

క॥ అని పల్కుచు వినురతనము
కనికరమున రతనమీయగా గైకొని యొ
య్యన మ్రొక్కి సంతసంబున్
బనుపడ దనయిల్లుజేర బయనంబాయెన్.

క॥ ఇచ్చటికత యిట్లుండగ
నచ్చోటన్ సత్య వెన్నునంఘ్రి గొనముల్
మెచ్చొందగు నందంబును
నెచ్చెలిగమి సెప్పగా వినియె దగులూనన్

చ॥ తగులము నాడునాటికి నెదన్ జిదురల్ బొనరింప నెంతయున్
బెగడివితాకుజెందు చెలిబిందముగాంచునొకోయటంచు లో
దగిలెడు సిగ్గుచే బయికి దా గననీయక దాచుచుండు న
మ్మగుదకుకంతు గాయిడియు మోపగుసిగ్గుసమంబులత్తరిన్

ఉ॥ ఒంటరిగూరుచుండి మరుడుత్తలపెట్ట గలంతబారి వా
ల్గంటిదలంచు నిట్లు మరుకాకల కోరుపజాల చుట్టువా
ల్దంట కరంబు నన్ను తనదాపున జేరిచి బుజ్జగించుచున్
జంటియబోలు మోవి చవిజూడగనిచ్చినదాక నెంతయున్

సీ॥ అవటుతో జని వెన్నునదిరించి యెదయందు
నుదుటుగుబ్బలు బిగ్గనదుము టెపుడొ

సింగారముంగారు చెంగావి సునుమోవి
పానకంబూని నే నాను టెపుడొ
చికిలద్దములనేలు చెలువుని చెక్కిళ్ళ
చెలువుమై ముద్దాడ గలుగు టెపుడొ
తొలుకారుమబ్బు సొంపులు గుల్కు మరునయ్య
నిండుకౌగిటిలోన నుండు టెపుడొ

కొల్చువారల కోర్కెల గూర్చగిడ్డి
వేలుపున్వాకబుట్టిన మేలితావు
లైనకరివేల్పు హజ్జలబూని కడిగి
తనరు నీటిని నాతల దాల్చు టెపుడొ.

ఉ॥ కన్నుల కర్వుదీర దమకంబున నాతని నవ్వుమోము నే
నెన్నడు జూతు వీనులకు నింపులు నింపెడు వానిపల్కు లే
నెన్నడు విందు వేడ్క లిగురించగ గూర్మి గవుంగిలించి న
న్నెన్నడు దన్పు గంతు నికనెన్నడు బంటుగ నేలుకొందునో

సీ॥ కరివేల్పు నొసలిచందురు తేటగాంచక
తగులుపెంజీకటి తలగుటెట్లు
బలురక్కసులగొంగపలుకువానలు లేక
నీ విరాలపుటగ్గి బోవుటెట్లు
సరిలేని దిట్టవాతెరతేనె యనుమందు
జెందక మైకాక డిందుటెట్లు
మరునయ్య కేలుదామరతూండ్లు లేకున్న
బట్టి కోర్కులమోపు గట్టుటెట్లు
జెలగి కంతుండు బరపు పూజిలుకు గముల

నడ్డగించగదేయని యచ్చెలువుని
పాలనెరిగించగా నొండ్ల బంచుటెట్లు
పంచకుండిన నామేను బట్టుటెట్లు.

ఉ॥ ఆతనివాతెరం గదిసి యల్లన నానగ బిల్లగ్రోపి ము
న్నే తరినేమిసల్పెనో బళీ నెరిచెక్కులపై జెలంగగా
జేతులనెన్ని పున్నెములు జేసెనొకో తొలి గొండగోగుపూ
వ్రేతలు నేమినోచిరొకో వెన్నునితోడనుగూడియాడగన్

ఉ॥ ఇంపునుసొంపునుం గలిగి యెమ్మెదనర్చెడి వన్నెకానికిన్
రంపెయనం జెలంగు నొకతాగనుగూరిచి యందచందముల్
బెంపునుగల్గు కన్నియకు బిగ్గరనంటెడు బెంకెనొక్కనిన్
గొంపలుగూల్చుగా నలువ కూళతనంబుల కెల్ల నెల్లయై.

ఉ॥ తావులు కుందనంబునకు దాపురమైనటు లించునందు బల్
పూవులుబండ్లు గల్గినటు బోల్పగు చక్కదనంబు రంగునన్
గోవెలకబ్బినట్లు కులుకుంబలుకు ల్మెరుపైన యంచకున్
దావలమైన యట్లు నను దప్పక వెన్నుడు గారవించినన్

సీ॥ బంగారు తగటుదుప్పటివాని నావాని
గావించగదవమ్మ గంగనమ్మ
బలునెమ్మికుంచె యాదలవాని నావాని
గావించగదవమ్మ రావలమ్మ
సుడివాలు సంకుదాల్చెడువాని నావాని
గావించగదవమ్మ గంటలమ్మ
ఎనలేనివాని చక్కనివాని నావాని
గావించగదవమ్మ గద్దిలమ్మ

పైడి రతనాలసొమ్ముల బరగ నిత్తు
పసుపుకుంకుమ తెల్లనివసనములును
కప్పురము గంధమును మీకు నప్పగింతు
నాదుమగవాని జేయరే నల్లవాని.

క॥ అని యెద గుందుచు నుండగ
దనకడకున్ వాణినాగ దనరెడు చెలి రి
వ్వున వెన్కవైపుగా జని
కనులన్ గైదమ్మిదోయి గట్టిగమూయన్.

క॥ ఉలికిపడి పిదప గనుం ద
మ్ములు మూసిన మగువపేరు బొల్పుగ దెలియం
గలుగుటకై మదిలోపల
దలతున్ జెలికత్తెనాగ దనరెడు వాణిన్.

చ॥ అనిన నెఱింగెనంచు జెలియంతట జేతులుదీసినన్ గనుం
గొని చెలియా నినున్ దెలియుకోరికబల్కు వెలంది వేడుచుం
డినతరి నేలవిప్పితన నెచ్చెలితెల్వికి సంతసించి లో
దనపొరపాటు కూరిచి విచారపడన్ సఖిగాంచి రిట్లనున్.

ఉ॥ అంతటసత్యభామ కనులందము చందము విన్నవోవుటల్
మంతగు నాటపాటలను మాని కలంగుట గాంచి లోన నే
వంతయు లేక యిట్లు బలువన్నెలు చిన్నెలుడిందియుండ నీ
జంతయటంచు నెంచిపిలుచన్ బలికెన్ జతగూరుచుండియున్

చ॥ చెలియయి పేల గుందెదవు చెప్పుము నెచ్చెలు లెవ్వరైన నెన్
గలత యొనర్చిరో మొగులు గారియపెట్టిరొ లేక తల్లి నీ

కలమట జేసెనో యెవరికైనను నీపయి నీసుగర్లైనో
తలిరులవిల్లు బూములికి దాలిచి కంతు డలంతబెట్టెనో.

సీ॥ బంగారు జలతారు పట్టుచీరెలు వేన
వేలు చిల్కులయందు వ్రేలుచుండ
రహిమించు పైఠిణీరవికె లిచ్చుకొలంది
నునువైన పెట్టెల నదిమియుండ
సొగసైన సొమ్ము రోజున కొక్కరీతిగా
గట్టించి బరిణెల బెట్టియుండ
గమ్మకస్తురియు గందమ్ము పున్గు జవాజి
మేలి చెక్కడపు డబ్బీలనుండ

పట్టెమంచాలు పరుపులు పల్లకీలు
జాళువాగిండ్లు మించు టద్దాలు జెండ్లు
నాటచేడియలును పనిపాటవాండ్రు
గలుగ నీవిట్టు లలమట నలగ నేల.

క॥ అని నెచ్చెలి పల్కిన విని
తన మది కోర్కెలును సిగ్గుపడబా టొదవిం
చిన నేమియనక పెనుచ
వ్వునకుఁ జేటెత్తు సిగ్గు బొరలగ ననియెఁ

గీ॥ మూడుజగముల బోటులతోడ గూడి
యొప్పుగా జెప్పరాని పల్కుండదరయ
గాన దెల్పెద నీకు నిక్కంపుమాట
వినుము మేల్కిళ్ళ చెలులు పాల్గొనగవలయు.

చ॥ చిలుకవజీరు పూములికి చెచ్చెర గైకొని నా యొషన్ హాః
హాళి యొనరించె తాళగలనా యెలనాగల నాము మీార
ట్టలయగ జేయ నాపనియటంచు కషంక నషకంజేసెదుః
వలమురితాల్పుజేరి తెరవా తరువాయి యొఱుంగజెప్పః

సీ॥ మురువుమేన్గలవాని నెరిమించు నెరమించు
నొరయించు సిరిగూడియుండువాని
నునుపుజెక్కులవాని ననతూపులననోపు
కనుచూపులను సొరుగాంచువాని
బలువువ్వటమ్ములు గలవాని గలవాని
గలవానికొడుకుసొంపొలుకువాని
యొగుబుజంబులను జెన్నగువాని నగువాని
నగువాని కెమ్మోవి సొగసువాని

మేటియగువాని రక్కసికూటువులను
గోటమీటెడువాని జమ్మెటియసట
డంబుమీారంగ జేయుపుట్టంబువాని
గలుపగదవమ్మ నామేను నిలుపవమ్మ.

క॥ అని తనచెలి పల్కినయం
తన సత్యకు ననియె నింతతహతహ జెందం
బనియేమి గొల్లబోంట్లం
దనియించెడువాడు నీకు నాకరుగాడే

శా॥ నీవాల్చూపులు నీదుముద్దుమొగముః నీలేతనవ్వుంబసల్
నీవాటంబగుగుబ్బచన్నుగవయుః నీమేలికెమ్మోవియుః

నీ వేసంబును నీదుజవ్వనము నీ నెమ్మేని సింగార మూ
హా వెన్నుండుగనుంగొనన్నిలుచు నే యాంవంత సేపేనియున్

సీ॥ వలరాజు పువ్వుటమ్ములకు జిక్కని దిట్ట
తమిజెందనట్టి గొనముల పుట్ట
తలయూచి యెద మెప్పుదలను గాంచనివాడు
గడువిరాళికి బాలుపడనివాడు
పలుకరించగ నాసపడని రాకొమరుండు
నవ్వునుంకించని జవ్వనుండు
చేసన్నలనుపనుల్ సేయ నెంచనిజాణ
పలికినంత నె రిచ్చపడనిగాణ

కులుకుచూపులు జూడని కోడెకాడు
మదిని యువ్విళులూరని చదురుకాడు
లేడుగద నిన్ను విని కన్నపొ్రిడలందు
వెన్నుడాగు నె నీలాగు విన్నవింప.

చ॥ అని చెలినూరడంబలికి యమ్మరొ నేనిక నల్లనయ్య యుం
డిన పటికంపుమేడను కడిందికడాని మెరుంగు మెట్లదా
రిని జని లోనికిం దరిసి రివ్వున బెన్వలిపట్టు పాన్పుపై
దశరుచునుండుసామిగనుపమ్ములకుఃదనివారగాంచియుః.

గీ॥ అంతిపురిలోని వెన్నునిల్లాండ్రి నెల్ల
నెడముగా జేసి యనను గావించిమించి
మించు నీసోరునెల్ల గుప్పించి తమిని
ముంచితేలించి యిటకు రప్పించుదాన.

కII చూడుము నా గడుసరితన
మోడకు వాడనుము తెగునని నొంకన్ దరిలో
జూడకు మిందుల కొరలన్
వేడకుమని వెడలె బోటి వెన్నుసి కడనన్.

కII అని చెప్పిన విని యతనిం
గనుగొని శౌనకుడు మొదలుగాగ వారల్
వెనుబత్తి సత్య యను సీ
ననబోడి యనలికతన్ వినన్ దలతుమనన్.

ఆశ్వాసాంతము.

కII వినినన్ బాడిన గోర్చిన
గనినన్ మొక్కిన దలంపుగావించిన వి
ల్చిన వేడుకొనిన గూడిన
జనువున మన్నించువాడ జగముల తోడ.

అచ్చ తెలుగు కంద గీత గర్భ చంపకమాల.

చII ఇల సిరినేల్దొరా జగము లేదైరగావగ జాలువాడ వె
ట్టల వలతీ కడుం దగుకడానివటంబును దాల్చు తోడ యొ
మ్మెలునరుదారగామిగులు మేన్మెరుగొప్పడి మేలిపొరిడ మె
ప్పుల బరణీ కలం పగను బొల్చెడు సోనల బంచుదాయడా.

గర్భ కందము

కII సిరి నేల్దొరా జగములే
దైరగావగ జాలువాడ వెట్టలవలతీ
అరుదారగా మిగులు మే
న్మెరుగొప్పడి మేలిపొరిడ మెప్పుల బరణీ!

గర్భ గీతము.

గీ॥ జగము లేడ్తెరగావగ జాలువాడ
తగు కడానిపటంబును దాల్చుతేడ
మిగులు మేన్మెరుగొప్పెడి మేటిప్రోడ
పగనుగొల్చెడు సోకులవంచురాయ.

చంద్రవర్త్మవృత్తము

చుట్టువాల్ మిగుల సొంపు గులుకుసేల్
దిట్టయాల్ మెరుగుదేరు నలుపుడాల్
మెట్టుజాల్ తళుకు మేడగములచాల్,
వట్టు లేక గలవాడ బలియుడా.

క॥ గొనముల కిమ్మగు జంగా
హానుమయ గావించినట్టి యచ్చతెలుగునన్
గొనబారు సత్య పెండ్లిం
వనరన్ దొలిగ్రుక్క యిది యనన్ జెలువారన్.





శ్రీరస్తు.

శుద్ధాంధ్రనిర్వచన

సత్యావివాహము.

ద్వితీయాశ్వాసము.



క॥ నిదురకు నిరవగుఁ గాదా
దరిజేరినవారి [illegible] కను [illegible]
కరకరి క్కనిఁ గాదా
నెరిజగము నేలుఁబోలిక నేర్పు [illegible]

గీ॥ సూతుఁడను, సత్య [illegible]
వాణి తనయుండొకే గెడునరో [illegible]
చెలియ మొగమైై ముడుచు [illegible]
బడియు [illegible]

క॥ పదమటి తెనియును [illegible]
గడువేడుక బెండ్లియగుచు [illegible]
ల్లాడుపున జక్కన బుట్ట-
పొడియున నెరు[illegible] సంజ [illegible] బుపముఁ.

ఉ॥ పేర్మోన చిమ్ముటఁ జమునిని, [illegible] ని, [illegible] టుకొంచు సోమలఁ
మార్కొనియెన్నలఁ జమున [illegible] గాముఁన్

దార్కొని కస్తురిన్ మిగులదట్టపుమబ్బును గెల్చియెంతయున్
గార్కొనుచీకటు గ్రవిసె గన్నులు గన్పడకుండ గాటమై.

గీ॥ అంత సత్యయు నెంతయున్వంత సుంత
నిదురజెందక తనమది గుదురుకొనక
పువ్వుటమ్ముల యెకిమీని పోటువలన
దత్తరముబొందు వీడ్వడు తాల్మిగుందు.

ఉ॥ కుయ్యిడుచున్న దాని విరికోలలనేయకుపూని యింక నీ
నెయ్యముచాలుగాని తరి నీకిదియే యని యెంతువేని మీ
యయ్యకుజెప్పి నీదు పొగరార్చెద దుర్భ్యకు పొంగినట్టిపాల్
పొర్య్యకిబాలుసుమ్ము మది బొంగకు క్రుంగకు చిన్న పోలికన్

గీ॥ పూవిలుతుడేడ పెద్దనిప్పుకలతోడ
సెదనిటులుగాడ బలుముల్కు లేయుటేడ
కంతుడవుగావు నాపాలిదుంతరాత
వీవుగాకున్న కనికరం బింతదవ్వె.

క॥ ననబోడుల నొప్పించుట
మొనగాని తనంబుగాదు ముమ్మొనవా
ల్గిన జోదువంటి వానిన్
గని తాకుము నీబడాయి కనుపడు నచటన్.

క॥ సిరిగల్గు దొరకొడుకు నని
గరువంబున గ్రిందుమీదు గానక బెలుచన్
గరితల గారించెద విది
దొరకొడుకులకుండ దగిన దొడ్డతనం బే.

ఉ॥ బంటుతనంబుజూపె[illegible] నుండుబోయె ను
క్కంటిని మారుకోన్నపుడు [illegible] బూదిజేసినా
డంట తలంచిజూడ బుద్రుటప్పులు [illegible]యున్
దుంటలవిండ్లు వైకెగయు తుం[illegible]మూకలు జం[illegible]లేవిగో

సీ॥ వేడితో వాడితోద్ద్వో[illegible] జేసె[illegible] సి
వారువంబులు [illegible]గాను
తియ్యని చెరకు చేతికినంది జపింతు
వొప్పనే నీ[illegible] [illegible]గాను
జుమ్మను తేంట్ల ఓంటుమ్మ నిపి[illegible]
వేర నీగొనయు [illegible]దూర
వెసమీర గసిడీవ నుసురు లు[illegible]
నీవాడిముల్కులు [illegible]యు

పువ్వుబోడుల కొ[illegible]ల బూ[illegible]మీ
రవ్వజేసెద [illegible]
ముప్పతిప్పలు బెట్టెదే [illegible]
పిన్నవే యింక నీమేను [illegible]లిపోను.

గీ॥ అనుచు నీకీతి గసి[illegible]బును వా[illegible]
తిట్టుచున్నంత దూరపు [illegible]
చలివెలుగు రాక [illegible] చక్కజేయ
దీయు వెలిదువ్వెవన దూప్ప [illegible]వొచె.

సీ॥ వగబాసియున్న యాత్మగల[illegible]యు
బరతెంచు [illegible]చుట్టు [illegible]

నెరజవ్వనమున జూపఁదయా నెలంతుక
మురువుగారెడు ముద్దుమోమనంగ
ఆకసంబను గోడయందు రాతిరియను
ముద్దరాలిడు నిలువు టద్దమనగ
వేల్పులెల్లరు గూర్మి విందారగించుచో
నెరిమించు వెండిపళ్ళెర మనంగ

కోర్కెలూరించు తెలిమందుకుండ యనగ
జాల్పు తేజు లనియెడు బెజ్జములు గల్గి
చల్లదనమును జల్లించు జల్లెడనగ
నింగి గనుపట్టె నపుడు రేసంగడీడు.

సీ|| జగములన్నియును ముంచగనొప్పుతరిని యే
పారి పైపచ్చు మున్నీరనంగ
రేనాటి నెలయను ఱేనికి వలపుతో
గట్టనిచ్చెడి తెల్లపుట్టమనగ
చందురుండను పెరుగుం దివ్వెచేనొప్పు
పాలగచ్చిడు నాటపట్టనంగ
మల్లెపువ్వులుదాల్చి మంచిగంధమలంది
నగుచుండు మగువల సొగసనంగ

కెల్లుపాలను వెలిదమ్మి మల్లె మొల్ల
వెల్లి జాబిల్లి పూసిన యుల్లి వెల్లి
మొల్లముగ గెల్చి చీకటి నెల్లబీల్చి
నిండువెన్నెలదగె పిండినెరపినట్లు.

గీ॥ కంతుసెనుబారిలో బడి యొంతొ కలత
బారికుంద సత్యయపుడు గోరుచుట్టు
పైని రోకటిపోటు కైవడిని నగ్గి
గురియుచును నిండువెన్నెల చందమామ గాంచి.

క॥ అల్లునికి తోడుగా జెను
బల్లెంబులు బూని వెలుల బాముల బెట్టన్
మెల్లగవచ్చితె బెద్దలు
వెల్లముగా గన్నమోము తెలుపగుటెటబా.

క॥ పుట్టితి సిరి తోడై లో
ల్పుట్టిగ బాల్యముడలిజగముబండుగ మిమ్మిక్
వొట్టితి వెన్నుని వలదివి
కట్టా నీవిట్టు జేయ గాదనరె యొకరల్.

చ॥ గురుని పడంతితోడ గవగూడినవాంఛ యుంచు లోన వా
నెఱిగియునెత్తికెక్కుమునిసింపుల నిర్వరించి కొంకకే
మురియుచుమిత్తిగొంగతుడిమోసమొనర్చెడుదుంపగింద్రమున్
గరితలు తల్లులైన వెలకత్రియలుం బలె గానుపించరే.

క॥ సిరితో బుట్టితి వని లో
గురుతెరుగక యంద్రము నిన్ను గొప్పగు వినుత
త్తరి దరికొనగా బుట్టిన
వెరవరి విడి నీక చెల్లు వేరన నేలా.

సీ॥ కడలిబెంజిచ్చు సాపడి సుంతమేన్వెంచి
విసముతోడను బయల్ వెడలివచ్చి

చిచ్చరకంటి పై నీక నట్టిటును బొర్లి
రాహుకేతువుల కోరల మెలంగి
నెలనెలకును వేడినెలవు జెల్మిని జేసి
పొడుపుగొండను సెగ లడర బెరిగి
కడుకాకచే దెల్లబడు జబ్బునను దూలి
పడుచుల బలుతిట్లబడుచు ముదిసి

నట్టి నీవెట్టి వారల కరసిచూడ
జల్లదనమిత్తు వనుమాట పొల్లుగాదె
తెలిసితెలియక నిను జలివెలుగటండ్రు
నిక్కముగ మింటనిప్పులు నెరపుతేడ.

గీ॥ విసముతో బుట్టి మిగుల గక్కసముదోప
దండ్రినిగలంచి తమ్ములదాయ వగుచు
పగలొనర్చెడివాని పెఱబ్రాపుజెంది
చల్లగా రేయిద్రిమ్మరి జారెదార.

క॥ అనికంతుం గలువలరా
యని దూరుచునుండ జల్లనగు తెమ్మెర మె
ల్లనవీవ నయ్యెదన నది
యును విసమై నిప్పుగాడ్పై కోయవదోపఁ.

క. వలినాలిగాలి నన్నిటు
చలమున గారించ నీకు జనునే నీవెం
జలువతనంబున కిమ్మగు
మలయంబునబుట్టు వెందు మాటితివొకదా.

గీ॥ చెమరుగునకు నేస్తకాడు బల [illegible] పలుకు
నన్నటుల నగ్గితో నేస్త మమత జేసి
జగములేప్పు నిప్పుసుమ [illegible] రెంచు
వితము విత పండ్ల చెట్లను [illegible] చుంగ.

ఉ॥ పాముల చేత మ్రింగబడి బస్పనిపుడూ [illegible] సంబు నిక్
బాసిపగబైటవచ్చి యది [illegible] యన [illegible] మొన్న నే
రావని తోటలఁ జెరిపి పోయిన గొడ్ల లేగ గొట్టు నీ
తో మరియెవ్వరీడు బలుదొందువుకుం బనులందు [illegible]రే.

క॥ ఈరీతి దిట్టుచుఁ [illegible]
బారింబడ కలగుచుండ [illegible]ంబున గొ
క్కోరోకోయని కొన్నల
పూరింపఁ గూసె కోడిపుంజుల గుంపుల్.

సీ॥ వేవెల్గు రాకను విని సంజదిట్టిన
ముత్యాలసాపట బోట్లనంగ
తరిరేడు వేనెలంతను పెండ్లియుకట్ల
తళుకులు నవ్రతనాల [illegible]యనంగ
చాయయఁ బోటి మెచ్చఁగబొట్టపంపు వా
క్కుంపుటౌపలపూసి [illegible]ంగ
దూర్పను చెలి యుబ్బుతో [illegible]కవాడిగి [illegible]
ట్టిన మగరాతి గుండియనంగ

పట్టపగలింటి రాజురా బయనమైన
పొడుపుగుబ్బలియను చిచ్చుబుడ్డిగాల్ప

రివ్వుమనితొల్త లేచుపెన్ రవ్వయనగ
నక్కజము మీరగా వేగుజుక్క పొడిచె.

చ॥ తెలతెలవారె దూర్పుదెస తెమ్మెర మెల్లవీవజొచ్చె ది
వ్వెలసొబగంతయుం దరిగె జేర్మి బులుంగులు గూళ్లనుండియే
కలకలలాడె నింపుదొలుకన్ విను జవ్వనిమేన గప్రిపున్
గలపములందిన ట్టుమరె గల్లుమటంచు జగంబు మేల్కొనెన్.

సీ॥ తమ్మిపూబోడికందము వింతగావచ్చె
రేవెల్గురాల సీర్నిలుపజొచ్చె
జక్కవలొండొంటి జతగూడుటకు మెచ్చె
నిరులకు దెసలేక సెందువొచ్చె
చెనటిచేడెలకు మోమున నెవ్వగలు నచ్చె
గడలెల్లదెల్వి జొక్కముగ హెచ్చె
జిగురుటాకులనున్న యివమంతయును విచ్చె
వెస మరుండించు విల్ విడిచిపుచ్చె

గలువపసలొచ్చె పురిపుల్లుగములు విచ్చె
జనుపుదొంగలమైవ్రిచ్చె జగము వెచ్చె
పారులనుసంజవార్చెడి పనులు త్రిచ్చె
పొడుపుగుబ్బలిపై బ్రొద్దుబొడిచివచ్చె.

గీ॥ గుడుసుకైదువజోదు మేల్కొల్పువాండ్రి
పాటలను బద్దెముల దెల్లవారుమున్న
లేచి తరిచెయ్వులనుదీర్చి లేతజవ్వ
నంపు చెలినోర్తు నుడులదేలింపుచుండ.

సీ॥ ఒకముద్దుచెలిదిద్దె నొాగి సన్ననామంబు
నొకకొమ్మ సెరతమ్మ నొసగెచుక్క
యొకబోటి వలెవాటు నొప్పుగా సవరించె
నొకనెలంతయలంత నునిచెపొ్రిగు
లొకజంత కడువింతలొాలుకు పత్తినిచ్చె నొక
మించుబోడి పేరుంచెమెడను
నొకతె కైదువుసంకు హొయలుగా గుదిరించె
నొకముద్దురా లద్ద మూనె నెదుర

మంచిరతనాలపీఁటపై మగనినిల్పి
యెన్నియోచెయ్వులను ముదిగించి రప్పు
డెలమినొక పెండ్లియగువారి కన్నియుండ
నేమియనవచ్చు వెన్నునియింపుసొంపు.

ఉ॥ అప్పుడు వాణి సత్యకడ నాడినమాటలగూర్చి యెంతయో
యొప్పిదమైన చెల్వమున కొప్పగు వేసముబూని సొంపుమై
జిప్పిలసన్న చక్కెరను జిక్కసి తేనియబూలచెండులన్
గప్పురపున్ విడెంబులను గానుకగా గొని వెన్నుసింగనన్.

గీ॥ పయనమాతోడ నెదురైన పంక్తిగంప
గాంచి మదిలోన భొంగి రొక్కంబొసంగి
యేరుకోల్పండ్లుగొని యింపుమీర
మరునిగన్న య్యాదేవిడీ కరుగునంత.

ఉ॥ వాసివహిర్చు వాణిగని వాకిటికావలిదాయ వప్పగా
మోసరిలంగబోవు చెలినొప్పగగాంచిన వెల్లనసుగుల

బోసెను తొండముల్ పయికి బూసిచి చల్లనినీరు రివ్వునన్
దోసిచనన్ నెలంత యిసిరో యివి మాచెలిపాలివన్నటుల్.

గీ॥ ఇట్టుచని యేడకేగెన వెద్దిగోక
యెవరికడ కేవ్వరి తెవ్వ నీ విటులరమ్మ
టంచుబల్కెడు తొత్తులగాంచి వారి
నేవియో మంచిమాటల నితవుపరచి.

ఉ॥ పూచిన మల్లెతీవియలు బూనికగాగ గడాని మెట్లపై
దాచెడియెఱ్ఱతమ్ముల నదల్చెడి యద్దుల బల్ బెడంగు లా
హా చలివెల్గురాపణకులందున వెన్నుని మేడలచ్చు కెం
తేచెలువారు బొట్టునిడ తేజున వెగ్గెడు మోమునందగున్.

ఉ॥ అత్తెలిరా మెరుంగు పనియందపు మేడచిడీల వేల్పురో
కత్తియలబ్బురం బెసగ గన్గొననిల్చి రనం గడాని కొం
జిత్తరువుల్ సెలంగి చెలిచక్కటగందము బూయ గన్నుపై
కత్తి కనుంగొనంగ సిహిహీయని నవ్వట లబ్బురంబగున్.

గీ॥ మేడపై వాకిటను జొచ్చు మెలతగాంచి
చిన్నపడుచులు మరియాద జేసిలోని
కేగుడమురమ్మ చూచెదవేల రమ్మ
టంచు పనులాగ జనియెడు నట్టితరిని.

సీ॥ ఇటురమ్మ చిన్న ముచ్చటయంచు బిల్చుపం
జరపు జిల్కలకు జక్కెర యొసంగి
నడకసొంపులకు వెంబడిదాలు రాయంచ
గమి తమ్మికొడల గట్టివైచి

యాటపాటలను టాటోటు జేసెడు బోంట్ల
కుడుగరల్ కప్రింపు విడెములిచ్చి
గౌరవంకలకు దేంట్లకును గుంచె పిట్టల
కింపైన కానుక లిచ్చి తనిపి

మరువ కచ్చోటి యందరి మచ్చికలను
యెట్టులోకాంచి యాజగజెట్టియున్న
లోనిమగరాల మగరాజానుమీరి
యబ్బురంబౌ హజారము కరుగునపుడు.

సీ॥ పదియారు వన్నెల పసిడినుప్పరిగాళ్ళ
యుయ్యాల గీల్బొమ్మ లూచుచుండ
పొలుపారు బంగారు పూవారములు సన్న
మంచునా బన్నిటి సాంచజల్ల
జంత్రముల్ వేలుపుంజంతలొకోయన
హరువైన పాటల నబ్రపరచ
బలురంగురతనాల కలికి చిత్తరువులు
ముడిచి మేల్ కపురంపు విడెములీయ

రుక్మిణి హొంరంగుతోడ బిసుంపవెలయ
దనయొసంగెడి యానలు దలనుదాల్చ
నెంద రెందరో వాల్గంటు లెదురుజూడ
దిట్టయై మించు నా జగజెట్టి కపుడు.

క॥ మొక్కికొని చన్న కాన్కలు
రక్కసిసూదునకొసంగ బాబల్కులజో

డకొక్కమ్మ గాంచి యెంతయు
మక్కువ దోపంగ నేమొ మాటాడికడున్.

క॥ నీరాకకు గత మేదని
గారాముక నడుగ గుడుసుకై దునజోదున్
గూరిచి యిట్లను జెలి య
య్యారే నెరప్రోడ విట్టు లడుగుదె నన్నున్.

గీ॥ అనిన వెన్నుండు వనజుది నరసిచూచి
గుట్టుగలమాట యాట లో గురుతెరింగి
వినదగిన గట్టిపనివాండ్రినునిచి తక్కు
గలుగు రుక్మిణి. మొదలైన చెలులనెల్ల.

గీ॥ తాన మొనరించి సాపడుతరి యిదేయ
టనుచు దరిదెల్పువారిచే వినగవచ్చె
గాన మీరెల్ల రిరవుల లోనికరిగి
యోగిరము దినుడన వార లేగిరంత.

క॥ వెన్నుని కిట్లను చెలియో
యన్నా యొకమించుబోడి యందంబులకున్
ఉన్నియ రాకన్నియ బలు
మన్నియ వన్నియల తావి మల్లియ తెలియన్.

క॥ కొామరిత సత్రాజిత్తున
కమరున్ మరుసంపు మొలక యందము గులుకన్
దమినేలు చిలుకమరునకు
దములపు లేదీసనీను దగు గూర్పంగన్.

గీ॥ అనిన నెన్నుండు గొప్పకొంచెంత రొక్క
మెక్కువైనట్టి రతనాలయుక్క వేల్పు
జెట్టునట్టును తనకిచ్చినట్టుపొంగి
సమిచ్చితప్పిచ్చునై వెన్నయునొప్పవిడిచె.

గీ॥ బోటి నీచెప్పినంతటి వాటమైన
సొబగుగలదేని నామీఁదసుంతపెంపు
జూపినను గూర్చి నామేషజాడయిచ్చి
నిన్ను గడుపూర్మి జూచు మన్నింతునరిన.

క॥ ఆయెలజవ్వని యంకము
వేయితలల చలువనలువ వేలుపుటెక్కెం
మాయురె చెప్పంజాల రహో
యోపినయంత వినుతునని యిట్లనియెన్.

సీ॥ నెలదినవ్వమొగంబు వేల్పుబువ్వతలంబు
నెరజవ్వనులకురుల్ నెలపకురులు
చికిలద్దములనేలు చెలియచెక్కుడాలు
పుడకతేనియగోవి పసతిమోవి
మరునికొన్నినతూపు మడతుకవాల్చూపు
గరితకన్నుంబోలు గిండుమీలు
మెరుగెక్క పాలిండ్లు మేల్మిబంగరుకిండ్లు
చెలియనూనూగారు చీమబారు

మిన్నుసమమెన్నగా నెనుమెలతకౌను
అనటికంబాలు తొడలు రాయంచనడలు

లేమనీటున కెందును లేమ లోటు
అన్నుతలమిన్న సాటి యొకండైన నున్న.

కం॥ వలబడు జక్కవదోయిన్
బలె తలఁపునకాన జిల్గుపయ్యెదలోనన్
గులికెడు గుబ్బచనుంగవ
యెల నాగకు వింతసొగసు నిచ్చెం బళిరే.

కం॥ నగవును రతనపు ప్రోగుల
నిగన్నిగలుగుప్పగూరి నెరిచెక్కులకున్
సొగసిడె చికిలద్దంబుల
వగిలినవెన్నెలమెఱుంగుదాటులు నాగన్.

కం॥ నూవ్రుం బూవ్రును సంపెగ
పూవ్రున్ మొగ్గయును బోలతిముక్కున కెనయే
లా వెదరి మోముసంపెను
కావ్రున యలదేవి వ్రేలఁగడగదు గానన్.

సీ॥ మరుచిక్కటూరి చూపరియాతుటూరి బల్
హరువామిటూరి యాగరితమిన్న
మరుపంపుసొల్క యమ్మ్రుదుచేతిచిల్క బం
గరుమేల్మి గిల్కుఝూ కల్కియెన్న
లేగున్న మానిబలే కప్పురపు దీవి
గాటపుకాంతివి పన్నిటికోవ్రి
యొనలేనితావి సొంపెనయు నున్ జెంగావి
దనకారు మోవిచెంవమ్మిబావి

యా హొళకం గా సొబగువంగు నా జెకంగు
దాని యొయ్యారపుందీరు దాని సొగసు
నట్టి సింగారముంగారు నాసిగార
మెందుపొలతుల యందు లే దేమనందు.

చ॥ మురిపెము గారునవ్వును మోమొనయున్వలిపప్పుపువ్వుచూ
పరసిన మారుతూపు కనులా తొగ లేయనవ్వు గుబ్బలా
మురువగుపూలచెండ్లు బుజముల్ మిగుబాగుమరతూండ్లునాగన
మ్మరువపు మోక నెన్నడు మాత్రము మానికము న్న పిల్లవకుల్.

క॥ అనిబోటివింత సొగసుం
దనమును దెలియంగ జెప్ప దనమేను సొగ
క్కని తాల్మి చళుక్కని చి
క్కనిగుండె తటుక్కనని గనిపించుచున్.

సీ॥ ఆచానమోవి నా కందజేసిననీకు
గెంపురాపతకముల్ సింపువాడ
నెలనాగ గబ్బిగుబ్బలనొత్తి గగ్గింపు
మింపార పైడిగిండ్లిచ్చువాడ
జిలిబిన్న నవ్వువెన్నెలలు బరవ్వనొనప్ప
హారువంజి తెలిముత్యాలసరుల నిత్తు
నెలత చెక్కిటనుముద్దు లొనర్పగా నింపు
మించుటద్దాల్ నీకు నొసగువాడ

నతివ లేగాను బిడికిట కవురనిమ్ము
పొందుగా నిన్ను జూచి మున్నెవ్వ జేతు

నిత్తునిత్తునటన్న వా డీయకంచు
నెంచగాబోకు మావఁగాంచునన్ను.

క॥ ఇటులాడినవెన్ను సి య
ప్పటిముచ్చట లాలకించి వాణియనుఁ మా
నటిపూబ రమ్మి పువ్వుల
జిటుకుచిటుకనుచుగోయు చెలిజూపింతుఁ

ఉ॥ వారలయింటివెన్క జెలువంబగు పువ్వులతోట తేటనీ
రూరుమడుంగువింతయగు యెప్పడితమ్ములకల్వపూలనా
చేరువజల్లనై పువుల సెజ్జలుగల్గుపాదల్ దనర్చు వెఁ
దారినివచ్చి నీవచట దాగి కనుంగొను మింతి నేర్పడఁ.

సీ॥ కనుసన్న జేసి మెల్లనబిల్చి వలపింపు
మెలతరమ్మని పూచి పిలువబోకు
చెంగావిపెదవి మచ్చిక జేయుదువుగాని
జుమ్మటంచనిపట్టి జుట్టబోకు
ముగుదచెక్కిటముద్దు మోవినుంతువుగాని
పలునొక్కులనుగాటు పరుపబోకు
కొదమగుబ్బలుముట్టి కూర్మినింతువుగాని
పిరిదులునట్టుగ బిగ్గనదుమబోకు

మెలమిజెన్నారగా కౌగిలింతుగాని
యక్కునక్కునగదియించి నొక్కబోకు
నిన్నమొన్నటిచిన్న రాకన్నె గాని
చాన నెరజాణగాదు నాయాన నీకు.

క॥ పడతి గనులారఁ గన్గొని
కడపటనీయిచ్చకొలఁది గావించెద నే
తడవయ్యె వచ్చి యింటికిఁ
వెడలెద సెలవిమ్మటంచు వేఁడ్కని చెచ్చెన్.

క॥ చిరునవ్వు లేవెన్నెలఁ గున్
సరిరా నెరనీటు నడవఁ దనముగని యు
వ్వారిబోణివెంట నంపలు
మఱిపెంబున నడువ సత్య మాఁపిలుచుచున్.

క॥ వచ్చినచెలి గని పన్నన
లిచ్చికడుం దీవరమున సిట్టను బంధా
పచ్చిడియొ సీతటసుజని
వచ్చినపని చివర మేలువాఱఁ జెప్పుమీ.

ఉ॥ వెన్నుఁడు పెండ్లియాడు నిను నేడుకతోననియన్నదేని నీ
యన్నటువంటిమాటగల యక్కరముల్ప్రతిపల్కెనేని మేల్
హొన్నగలుంతు నక్కరముకొక్కటిచొప్పున నందియుంబులే
దన్నులమిన్న కూర్మి చెలువారగ జెప్పవె ప్రొద్దుపుచ్చకే.

గీ॥ అనిన సత్యాణియును తనయనుగు
బెరిమదైవార సిరివానగురిసినట్లు
వేల్పురాజెట్టుపండు జేపెట్టినట్లు
డెంద మిగురొత్త బల్కె నీచందమునను.

క॥ అగుబెండిలి కృష్ణుడు నిను
జిగుగాకుంబోడి సంతసిలుమీ మఱిల్లో,

దిగులున్నవాడి యన సిగ్గును
జిగియును చిరునవ్వు దొలఁక జెప్పుమంతయు నా౯

క॥ తలపగ నెన్నో పున్నం
బులు తొలిపుట్టువునఁజేయు పున్నెంబుల పో
వులకబ్బుగాక లాతుల
కలవడునే వాని జూడ నన్నులమిన్నా.

క॥ తొలి నే నొనరించిన బల్
కొలలన్నియు గొండలట్లు గూలగ వేల్పుల్
నలువయు ముక్కంటియు గన
నలవి యొకింతయునుగాని యతనిఁ గంటి౯.

సీ॥ రుక్మిణీ మెరుపు గార్మొయిలునా నగువాని
బంగారురంగు దుప్పటమువాని
వెలిదమ్మలన నల్పు చెలగు కన్నులవాని
వలమురిసుడి వాలు గలుగుగాని
జెలిమిన్న లెందరో వలచివైబడువాని
గమ్మనితావుల జిమ్మువాని
పలుకుపల్కిన జవ్వ ల్గులకరించెడువాని
నెరజాణయై మించు నీటుకాని

గంతునకు దండ్రియనగ జొక్కమగువాని
నలువపుట్టిన తమ్మిపొక్కిలిగలాని
నొరపుగలవాని నొయ్యారమొలుకువాని
గాంచి నా డెందమును దనియించి మించి.

చ॥ అని నెటులో యొనర్చి చెలియా నినుగాంచి [illegible] నుప్పుటించి నీ
తుదిమొదలేర్పడం బలికెఁ దోరపు [illegible] జన్మనంబు నా
చదురుకొలంది చెప్పమని జాల్గొని [illegible] యా
చదురుఁడు ముస్గిఁ దేలి కడుజాలి నసుకా బ్రతిమాలఁ జేసితిక్.

ఉ॥ ఎల్లియొ నేఁడొ నీకు గనుపించు నయంబున [illegible] మె
త్తల్లన గౌగలించి [illegible] మొగంబున మోముసుంచి కౌ
గిల్లి చనుల్ గలంప [illegible] ముద్దులన్
బెల్లుగడించి వేడ్క [illegible] నినుక్ గనుగొంచు నెచ్చెలీ.

క॥ అనిచెప్పిన సమ్మతియు
తనమో మరవాంచి సిగ్గు [illegible]
కన నుప్పొంగింజ సీనో
టను బడి నానవని [illegible] గొట్టుగొలెక్.

గీ॥ నిండుచందురు [illegible] సిగ్గు
వెల్గునగు మోమునను [illegible]
వలచి కోరినవాడు చేపట్టనున్న
మాటకన్న గలదె [illegible].

గీ॥ అనల సత్యయు సంతోష [illegible]
వెలది నీ [illegible] చెప్పితివి [illegible]
నల్ల నల్లనివాడు నాకబ్బు [illegible]
నెట్టులే నూపిరని [illegible].

చ॥ అనునెడ దుంటవిల్తుడయి పమ్ములు బూని [illegible]
జని బళి చాంగన [illegible] జేపెనవించిని [illegible] తేటిరా

గోనయము సెక్కవెట్టి చెలిగుబ్బల రెంటికి సందునఁ జెరి
ల్లున నూరిజూచియేయ గడులోబడి సైపగనోప కిట్లనుఁ.

సీ॥ వెడవయా సెడదను నిడుదన్కైదోయిఁగెం
జిగురాకు జేతుల సొగసుజూచి
కెంపు మోవియు నిగారింపుజెక్కులు జెలు
వంపుకన్నులు గూర్మి నింపజూచి
బంగారు మేల్వలిపంబు దాటిచెలంగు
ననటి పెందొడల గన్నారజూచి
చిరునవ్వు లొలుకుచందురుని బోలినమోము
సొగసంతయును బిట్టుజూచి చూచి

కులుకుచన్నుఁ గెమ్మోవి యలరుదొడలు
మించుమోమును నిను దొంపరించలేదె
యొట్టిగట్టువవే జగజెట్టి నట్టు
లెట్టు విడిపించి వచ్చితే గట్టువాయి.

క॥ అనిపల్కెడుతరి నా కొ
న్ననబోడిం గూడియాడ ననగుత్తులపే
రొనగూర్ప బచ్చుకప్రిపు
దునుకలునా వచ్చిరెలమి దొయ్యలిబోటుల్.

సీ॥ కమ్మ కొ్రిన్వరు లివిగట్టించుకొని వత్తు
నని వేడి వచ్చితి నని యెలవాలి
మీకు బొల్పగు తెల్లనాకులే తెచ్చెద
నని మోసగించితి నని యె భ్రమరి

యబ్బుతో పైటకొంగౌడియు నహాల్లానువాని
కనటుగా నచ్చితి ననిరెం మాని
త గాదు నైపుమీా తనియ ంచుగొమాక్కొ
చెలకినచ్చితి సిట కనియు సుమతి

మగనిపోన్నైన నెట్లైన వసల ొచ్చు
సత్త గనుబాలిమివచ్చితి నను ను
వడుచు రాగ సిల్వగాజట్లు నెల
డంకరిని నిచ్చినచ్చితి నను గని.

క॥ వచ్చిచెలులెల్ల సత్యన్
మచ్చికమీాఱంగ నిక వ గకల
చెచ్చెరవుష్పాలతో టను
వచ్చేయుని యాడిపాడి రను ంగ యన్.

చ॥ అనివడి సత్యదోడుకొని యన్న నను మామువాయుం
డినకతమేమి మున్న కడింది యొయానము లే దేమి చ
ప్పున సెరిగించవే చెలిమిబోటుల క్కెనియు దాచనావచే
యన సెడయేమిలేసిన నొనసి నప్పాడు తోటఫూచ్చినన్.

సీ॥ చివురుగేలెత్తిపిల్చెను గున్నమావి మా
టికి చేయిసాచె బంధిగుడుమంచ
పండ్లుగన్పరచె మేల్పడితియ్యమానిమ్మ
వంగి కైవాలిల్చె గపలింపుడునటి

చేటంతమోహముజేసెను రెచ్చితమ్ములు
ఘుమఘుమతావిచ్చె మల్లెలెల్ల
బాలగుత్తుల సురపొన్న మన్ననగూర్చె
నాగుడీమ్మని తీవె లనగిపెనగె

పొదలుపిరిసెజ్జలునిచి నిల్చువల సత్పె
జంకెనయజూచెరమ్మని మంకెనవిరి
సన్నగాలి సిస్తరుగేల సన్న జేసె
నన్నితీవలుబోదలు పెట్లన్నవలను.

సీ|| ఎలనాగయొకతె యుద్యోగనూగగాజొచ్చె
బెల్లుగాబెనుచేప మల్లెతీవ
విరిబోణియొక్కతె విరులుగోయగసాగె
సంపెంగవిరజాజి సన్నజాజి
చానయొక్కతె పొదలోన దూరగడంగె
యింపైన నవప్రిక్క యొక్కతెంగ్రక్క
మారేడుజివ్వురొక్క మగునదుర్చింపదొడంగె
గంతునిగెల్వ ముక్కంటిగొల్వ

జెలియయొక్కతె నెపలికుంచియను వలను
తమ్మిగన్నులబంగారు తగటుసేలు
పిల్లగ్రోవియునుంబూని వెన్నుడనని
సత్యకడవచ్చి తమిగొల్పి చదురునలిపె.

క|| పలుకాడనైననోచమె
బలుకావరమొందిమమ్ము బలికించ రహా

కొలగావె మీకు నన్నుకు
కొంకొంయనిపక్కి పలుకఁగొనుచుండకుండఁ.

గీ॥ ఎపుడు మీయాటలన్న వే యుండుకొనుచు
కూర్మినాయాటఁ గనుమని కునికె నిప్పు
యాదవేంద్రుఁడు పడెడి పన్నె నో యమ్మ యనఁగ
కెరలిపురివిచ్చి కేక్కవైన గూసెను.

ఉ॥ కోయని కొల్లగా నప్రుమహాత్రేని గ్రామము నిత్యము నినిఁ
లోఁకయని సన్నమైత్తను నెలుంగ నబోడది సెల్పుచుంతియొ
కోకయని పాసియున్న చకోరములు నేసనరచ్చు కంతుసం
కోయని సత్యబిల్చపలుకోయన కోయన కోయలు ట్టుగన్.

ఉ॥ జుమ్మనుతుమ్మెపల్పుడ్రులు జొంప్పయటు న్న నలేని మాని జుం
జుమ్మసాహమియ్యదియ జుమ్మనయన్న నతోనలంగద్కపై
జుమ్మల బమ్మకొమ్మకిని జుమ్మనపాట్రిబలుకఁ గనుమ్మల
బమ్మెరవోతబాడె నసబాసిన యాలకి సోకగఁ దగన్.

గీ॥ అట్టియెడనెట్టివా రెట్టులంటిరేని
పెట్టునను జల్లి గాతిన్న పట్టుచేసి
వరుసమూరంగ వగుతాము రాగి నేరు
చుండ బలుకంగవాడుగ నయ్యె లోకమున.

క॥ అత్తలు మనకుం డరికిన్
నెత్తినయుంగొమందుండి సిల్పుదుగొందున్
వొత్తులవలె గుందుచు మన
మిత్తరినందులకు తగిన దిమ్తంచుదగున్.

క॥ కొడుకలు [illegible] తోడన
బుడిబుడి జను [illegible] పుం [illegible]
వడిగూరుచుండి [illegible]
నుపువులు [illegible] చుండుఁ [illegible].

గీ॥ కనుక [illegible] ల్లు [illegible] నుక [illegible]
లున్న [illegible] సుం [illegible] యు
నట్టి గాపున్న [illegible] చుట యామి [illegible]
మగలు [illegible] చు తీర్చ [illegible].

క॥ అనిపలుకు [illegible] లు
విని [illegible] నా [illegible]
గొని యా [illegible]
గిన జా [illegible] లు [illegible].

చ॥ [illegible] లు [illegible] లు [illegible] గా
ష్టులు [illegible] చే [illegible] గ [illegible] నున్న [illegible] రెలుండ్చి కా
పులు [illegible] ప్రా [illegible] యుం [illegible] తప్పుపూ
గొలకున జా [illegible] గున్న [illegible] పట్టుల.

చ॥ కొలకున జొ [illegible] లు [illegible] సుస్నా
నిలబడి చేతు [illegible] దుకొని [illegible] వ [illegible] సు
[illegible] జట్టును [illegible] గా
బొలుపు [illegible] గాము [illegible] యున్న [illegible]

ఉ॥ పుష్పగ [illegible] లులు [illegible] దేలుచు [illegible]
[illegible] సమ్ములు [illegible] గా

కొలగాదె మీకు నన్నటు
కొలకొలయనిపల్కె చిలుకగొరువంకలటన్.

గీ॥ ఎపుడు మీయాటలున్నవే యించుకంత
కూర్మినాయాటగనుడని కుంచెవిప్పి
యాడమొదలిడి పిల్చె నొకాయనంగ
కెరలిపురిపిట్ట కెవ్వున గేకవేసె.

ఉ॥ కోయని కొల్లగా జివురుగొర్కొని యెవవమెట్టుపైనిక్
లోకయని సన్నమైత్తగు నెలుంగునబాడెడి వేల్పుకింతియొ
క్కోయని పాసియున్న చెలిగుంపుఁ నేచగవచ్చు కంతుసం
కోయని సత్యబిల్చుపలుకోయన కోయనె కోయిల ల్మొగన్.

ఉ॥ జుమ్మనుతుమ్మెదల్పువ్వుల జొచ్చియటన్న నతేనిమూని ఝం
జుమ్మనసామమియ్యదియ జుమ్మననెన్నెరతోడపల్కె నే
జుమ్మల బమ్మకొమ్మకిది జుమ్మనపాడిబలుకంగనిమ్మపల్
బమ్మెరవోవబాడె నెడబాసిన యాలుకగల్ వగన్ వగన్.

గీ॥ అట్టియెడగట్టువారిపిట్టలెంతరొక్క
పెట్టునను జల్వగాడిన్నె పట్టుచేరి
వరుసమీరంగ దగుతాళ్లు లనసి కూయు
చుండ బలుకంగదొడగె నయోల్యలగమున.

క॥ అత్తలు మనకందరికిన్
నెత్తిపయింగూరుచుండి నిల్పుదురెందున్
దొత్తులవలె గుందుచు మన
మిత్తరినందులకు దగిన యెత్తంచవగున్.

క॥ కొడుకులువచ్చినతోడన
బుడిబుడిజనుదెంచి మంచపుంగోటికడన్
వడిగూరుచుండి చాడీ
నుడువులు జెప్పబోయుచుండు నూఁకడంకన్.

గీ॥ కనుక కోడండ్రు వచ్చినవెనుక నత్త
లున్న యెడ వారి నొండూర నుంపవలయు
నట్లు గాకున్న బహుచుల యానమీద
మగలు నత్తలు నడచు దీర్ఘానమొప్పు.

క॥ అనిపల్కు గమలమాటలు
విని లవలి సెబాసనాగ విమలయునొప్పన్
గొనియాడిరి తక్కుంగలి
గిన జాణలు వాణి సత్య గొంటిరి దానిన్.

చ॥ చెలు లటు లాడివేచి వెను చిమ్మనగోత్రులు పిచ్చికార్ల గొ
మ్ములు వమ చేతులందుగొని పూనిక మున్న టిచీ రెలూడ్చి కా
వులు బిగియించి సొమ్ముమడువుంపరి తిన్ని యనుంచి తమ్మిపూ
గొలకునజొచ్చి రాడుకొన గుప్పున నచ్చరలూడిపడ్డటుల్.

చ॥ కొలకున జొచ్చివారు జనుగొండలు దాకెడు నీటనున్న నా
నిలబడి చేతులందుకొని నీటెసగ న్నడుచక్కి సత్య ను
న్నెలమి దలంపనయ్యె సెలకేర్పడజుట్టును వానగూడుగా
బొలువుగదెచ్చి తెప్పనిడుపోలిక గాములుగూడియున్నటుల్

ఉ॥ పువ్వుగెళాకులిం జెలులు ముస్గుచుదేలుచు నీడకాడకున్
దవ్వులబోయినట్టితెరి దమ్ములు చెల్వలమోము లెంచగా

బుజ్జిలుతుందుతప్పి నెరముద్దుమొగంబు
రువ్వగ సాగినట్టి సొబగుదోరిసె విరుల

ఉ॥ చిమ్మనగ్రోవి బూని యొకచేడియ యొ
కమ్మన నోలయోలయని చేడియలెల్లగ
గొమ్ముల నీరుజల్లి యెడకు న్వడితో
కొమ్మ పెంరంగుపాల్కడలి గ్రిమ్మరుచుం

చ॥ చెలువయొకర్తు నోలనిడి చెల్వలు నవ్వ
వలపెముకుల్కుగుబ్బలగవన్ నదుమున్ ద
దలగక నంటుకొన్న నెలత ల్వొవవిల్తున్
దళతళలాడు కత్తులవితంబున బొల్చె

ఉ॥ ఒక్కపొలంతి తమ్మిగమి యుక్కరబిక్కు
జక్కగజేరి వాతినదుచక్కని నిల్చి వెల
రక్కసిగొంగదొంగయయు రాగతనంబున
పక్కకువచ్చునా యనిన బాగు బళీయన

ఉ॥ ఒక్కతె కంతువేస మనువొంవగబూని
జక్కమగంటిమిందగు వసంవగు సొంపమ
గ్రిక్కునగూర్చి కంతుడనగా నలవాని
బొక్కిపడంగ నేసె గురిబూనిక ఒక్కలు

ఉ॥ రంగగు నక్కొలంకు చెవరంబడి జవ్వను
ముంగులరీతిగా వమచను ల్పిరుదుల్

జంగున దూకుచుం గలతసెప్పగ నంపలి మీను లెండ్రిలున్
బంగరువంచలు స్వలికిబాగె నొడల్కడ డాపగా నడిన్.

ఉ॥ అరయ దేటనీటికోలనన్నవ మచ్చుగురాకుబోండ్లచే
గారియజెంది నల్లనయి కప్పునుబూని హొరంగుమాని య
వ్వారల యీతమొత్తల నవారిగ పెల్వారనిబొబ్బబెట్టి మీ
పోరితమోర్వజాలనని మొక్కెడి జెందువమోడ్పు చేతులన్

ఉ॥ అంతట నీటిసూటు జెలులాపి తటాలున నొడ్డుజేరి మే
నంతయు జిల్గులం దుడిచి యార్ద్రకుచల్ సరిగంచుజీరెలన్
వింతపరాన్నిరైక లెసగించి నగల్ జగిమీర బెట్టి బొ
ట్టింతయుదిద్ది కాటుకిడ నేర్పడి రమ్యతూష్పులోయనన్.

గీ॥ అవల బ్రొద్దాయె నీరవోయంగవలను
దీవలెక్కించుపలయు బందిరులవిరుల
గుర్వదురుమంగవలయును కోసి మరల
మరుని గెలుపంగవలెనని మగువ లెగుప.

క॥ అచ్చుట వెన్నుడు జేగను
హెచ్చరికవలిక్స సొమ్ము లెమ్మెలునిగుడన్
జెచ్చెరముచ్చట లెదలో
నిచ్చెనపై కెక్కి నిక్కనెరి బయనంబై.

సీ॥ మగనేతసల్పి పొల్పగుపర్చు నుబ్బుమై
నరుదెంచుజంత నింతైనగనక
పునుగుజవ్వాజి కప్పురముగస్తురిబూయ
బూనెడిచాన నింతేనిగనక

బిగికౌగిలింతకై బెళమమ్మైపయ్యెవ
దొలగించుకొని వచ్చువెలదిగనక
గమ్మవాతెర నాదుసొమ్మటంచెగువున
నొరులగాంచక మించు నువిదగనక

సురటివిసరెడి విరిబోడిసొలపుగనక
నొల్లెసవరించు గరిత మైయొరవుగనక
యడుగులొత్తెడి రుక్మిణినైన గనక
సత్యగననెంచి తమిమించి చొకళించి.

సీ॥ సొంపునింపెడిసంకు సుడివాలు నిరువంక
నొఱపుగా నిడుమాట మఱచిపోయె
బక్కారా రెక్కల బల్లంబుగట్టించి
ముఃసియెక్కెడుమాట మఱచిపోయె
మగువలు రాలునీరుగ గోవిబలికించు
మురువులంతకుమున్న మఱచిపోయె
దొరల తమ్ములను మంతురులను రావించి
మన్నించి పనిగొంట మఱచిపోయె

పొంచి చెలిగాంచి వలపునముంచికౌగ
లించి యులికించి పలికించి యింపునించి
పెంచి మరుబారి గడిసి సొక్కించి తమి న
లంచి మొక్కించి యిటదెత్తునంచు మించి.

చ॥ కుగు లసియాడ బొన్నె మిలికుంచియవీడ నెలంతలందరః
గొరకొరలాడ చుట్టలెటకోయని లోపల నాడనేమి మా

మొరయనిబంట్లు వేడ దనమ్రోలఁబులుంగుల రేడు జూడ బం
గరుపలెవాటుతోడ తమకంబెసఁగూడనడన్ వడిన్ జనెన్.

మ॥ చనికాంచెన్ గరివేలు పెట్టయెదుటన్ జాల్వారుపూదేనె బెం
చినపెంజక్కెరకేళిపండ్లగెలలన్ జెల్వంపు రాచిల్కగుం
పునసేర్పాటగుకూర్పుటాకుఁదరుసన్ బోల్పారులేమా విపు
ళ్లనుఁ జొంపంబుల గ్రప్పుంబొడుల నేయంబుల్ మదిన్ నాటగన్.

సీ॥ పెరిగిచుట్టెడితీవ యొరపిళ్లనలగి జా
ఱిల్లుచుండెడు పుష్పదేనెకాల్వ
పండి తమంత దా బగిలిన పనసపం
డ్లనుగారు నూటబెంపనయుచింక
నిగనిగమను నల్లనేరేటిపండ్ల ది
ప్పలనుండి పుట్టినపాఁపువాగు
తిరిగిచిల్కలువ్రాల దొరగు మెత్తనిమావి
పండ్లగుజ్జున పారు నిండుజాలు

గలసి పరచెడి యేటిచెమ్మఁదొడంగి
పెరుగు లేదీయమావి గప్పురపుటనటి
మేలిపండుల నత్తోటమాలియొకడు
దెచ్చి వసుదేవకొడుకున కిచ్చెమ్రొక్కి.

క॥ ఆపండ్లన్ గొని వెన్నుం
డాపేసను గనికరంబు నంటంగని హెం
జాపులొసంగెన నింటికి
రా పొమ్మని తోటక్రిచ్చ్రురం జొచ్చె తమిన్.

సీ॥ దానిమ్మపండ్లను దబ్బకాయలుగాంచు
గరితచన్నులటంచు గౌగిలించు
కవకవలాడు చక్కనియాకులను గాంచు
మురువ చెక్కిళ్ళంచు ముద్దులుంచు
దొండపండుల గూర్మి నిండారగా గాంచు
జెలియ వాతెరయంచు జెనకజెంచు
చెలువమ్ము వెలిజమ్ము తెలివన్మె విరిగాంచు
నువిదమోవంచు నిట్టూర్పునించు

తేటిబారులగాంచు నాబోటి కురుల
టంచు వడిమించి పట్టఁబలంచిపాంచు
ననటులనుగాంచు చెలితొడలంచు దత్త
రించు తమిగాంచు కోర్కులూరించు కొంచు.

చ॥ కువకువలాడు కోయిలలకుం బలుకుం బలుకంగుపచ్చవా
రువముల మోహిత కెంతొ కసరున్ విసరున్ మనస్సైన తేంట్లు
యుయ్యెలలి రవాలు గాలికలయున్ మరియున్ సొలయున్ బళా
యనున్ దివిరివరుంతు గొల్పుతరి శివరిపురి తత్తగాగనున్

ఉ॥ పూజజీపుళ్ల బొట్టలను బోడిదెనొవఱ్ఱ నసుంగతిన్నెలన్
జాలియొనర్చుచోట్లను బసంవగుచుట్లను జేసుబొంతలన్
మేలిమితమ్మి మొగ్గలను మించెడి తూండ్లను దొండపండ్లని
ద్దాలగు లేతయాకులను తావరరేఖల తమ్మిజొంపులన్
హాళినిగాంచి కట్టిచెలి యచ్చెలులన్ మది నెంచుబాళితో.

సీ॥ చిలుకపల్కులువిని కలికిపల్కులటంచు
నెదనెంచు గాఢని యొంగించు

గండుగోయిల కూతగని బోటిపాటంచు
నెపనెంచు గాపని యేపగించు
రాయంచ నడక లారసి చెలినడలంచు
నెపనెంచు గాపని యేపగించు
పూతమల్లియగాంచు నాతిలేనవ్వంచు
నెపనెంచు గాపని యేపగించు

చవులు తవులును నందముల్ చందములును
కొరతపీనికటంచు జీకొట్టు తిట్టు
నెపుడుజెలిగందు బలికి బల్కించికొందు
ననుచు తమిబొందు పగగుందు నకలుజెందు.

క॥ ఈవిధమై వెతగుడుచుచు
నావెన్నుం డటమటమున నట దిరుగుచు దా
పూవుంబందిరి నరవిరి
పోవ్రుంసెజ్జపయి బండి పొరలిన తరిలోన్.

ఉ॥ తమ్ములయిమ్ములన్ గలువతావులతావలమైన తావులన్
గొమ్మలు తమ్మలమ్మునకు గూర్చినకప్పురపుంబొడిం బసల్
తెమ్మెరయెమ్మెకాడు కడుతేకువదెచ్చి కడంగికల్పి య
బ్రమ్ముగ బమ్మతండ్రికి గరమ్మునయమ్ముగ జల్లెబైపయిన్.

క॥ కమ్మని యాతెమ్మెరచవి
గమ్మని వనకెట్టి చాయగా గలిగెనటన్
గొమ్మలు గొలనుంటను దెలి
సెమ్మరునబ్బ యిట గట్టిచేయియ కాదే.

క॥ తెలిసినవెంటనె తనయుడు
గుఱ్ఱమెక్కననిదెసకు [illegible] మునుముం
దఱ చక్కనిక్కఁ జూచుచు
నలకోలకున్ జేరి [illegible] యొకటన్.

మ॥ చనికాంచె న్నసతిగుంపు [illegible] మేనుంచి క్రొ
న్ననబోణిం బొంగుచు మే[illegible]దంద్రోయుచ
క్కనిమోము [illegible] లను చ[illegible]గ్గిన్నులు
గ్గొనబ వాతెరగ్గి [illegible] గొల్వ[illegible] యన్.

చ॥ మినుపెయిపట్టు [illegible] లోన గాలినే
ర్పునటమెట్టు [illegible] గట్టు[illegible] చం
దుసిక[illegible] సాగి [illegible] వాని చూ
పనుపడివ్రాయి [illegible] మేటరల్.

క॥ ఆ వెలతల సత్యాంగన
నేమ[illegible] తుల పా[illegible]
ల్లో [illegible] రోహిణి యోయన
గా [illegible] గాన్.

ఉ॥ వారి నిరన్నులన్ [illegible] దుపంద నే
గారితెదు [illegible] స్తనగ్గ పొ
ర్వేలుపుగొంగ రంగెసగ [illegible] లెన్
పోలుపటీలు లేక నల పొ[illegible] సత్యన్.

ఉ॥ అ[illegible] నొక్కయింతి చెలువా [illegible] నీ
కుత్తుకటిస్సలో [illegible] డన్

మత్తిలికూయుకోయిలలు ప్రాఁవ్వడిప్రాఁవ్వడిపఱ్ఱనిక్రొక్కటై
పొత్తులవీడి యిల్వెడిచిపోవగ జేయవె కందుమేమనన్.

మ॥ పురిపిట్ట ల్పిరముట్టలెత్తి కన నాప్రల్ కేళివలంజూడగా
సరవి న్మేకలపిల్ల లుల్లసిల గొంచల్గొంచకే మించ న
బ్బురమైకూయనికోయిలాక్వసుకూపుల్మారుబల్కంగగ్రిచ్చ
ర యేనుంగులుగొల్సులూడ్చుకొనుచా యన్సత్యప్రాబ్బల్లగన్.

ఉ॥ ఎండినమ్రాకులెల్ల జిగిరించెను ప్రాజ్ఞెరించె పుట్టలం
దుండినపాపతేండ్లు తలలూపెచివాలున లేచె నన్నువల్
కొండొకజిచ్చుపాటునుది కూసినబొమ్మలుయెమ్మెజెంది రా
గండరగండ దేవగునా కల్కి పెలుకంగగుపాటకత్తరిన్.

క॥ అప్పుడుకృష్ణుడు మైమఱ
పొప్పగ నొక్కింతనడిక్ నొగివలిగాలిన్
దెప్పిరిలి ముప్పునప్పిన
యప్పటిచందముగుటొంది యహహాయనుచున్.

చ॥ వినమొకో యచ్చకల్కుమువు వేణువు మ్రాయని మొలగంబునన్
గొనబువలిర్వ జంత్రమును గుత్తుకనొక్కటిగాగ కూర్చి హా
యిని దగబాడుచుండనదె యిట్టు తెనందిర్దిదిన్ గన్నా లనే
మొనయొడిదీనికంచు బళిరేయని యబ్బురమొందియుప్పనున్.

ఉ॥ ఈనగుమోముగోమునకి యాదనె నాతెర కొప్పు పెంపహా
యీనెఱిబారుసోగ మదికింపగునీకనువమ్ము లెమ్మొ యీ
చానకడానిడా ల్చనులు సన్ననికౌను నుదుండు గన్ను గై
మానినపువ్వుల న్విడునదో వదనానననొప్పించబన్.

సీ॥ పరువంబులను పస్తుబడియుండ కమరునే
ముదువారు చెలిమోము [illegible]
బండ్లుజిక్కనితేనె బానకంబిడకబ్బ
ద్రాక్షకపకిమోవినానియ [illegible]
పెంగిండ్లు బువ్వచెంద్రాసగక కల్గునే
గరితచన్దవద్దగాగలించ
వేల్పురారతనాల చాల్పులీకందునే
వెలదిపేనలిముడివేసి చూ

నిద్దమగునద్దముల యీపినిడుపులే
నించుజెక్కులపై ముద్దులుంచు [illegible]
యెన్నియొప్పుల్నె ములను గాసి [illegible]
నన్నుతలమిన్న సంగాత మలమ [illegible]

గీ॥ మేలినగలులేల మేలిమినగలేల
పడకలేల బుడుకుదోడుకులేల
బుడమిబడయనేల నోడలేల నీపు
బోడితోడ జోడుగూడకున్న.

ఉ॥ నిండగు జవ్వనంపు [illegible]
గొండలపట్టున న్నిలిచి కూటికి వాతెరలే
యెండకు బువ్వపోనలకు సీవరగాలికి నో
బండెడుదాక వీకసెపట్టి పెనంగుదు నిం [illegible]

క॥ గుబ్బలు లదరిన బుడమియు
మబ్బును దలకిందుగాగ మార్పడి [illegible]

బ్బిబ్బై సంపఁగిము బోర్లిన
నబ్బా యిక సైఁపజాలనని కొల్తుమరన్.

గీ॥ అనుచు గన్పడనుంకించు నవనునందు
దెరవలందరు లేచి కొఱ్ఱవులుగోయ
దెసకునొక్కతెగా జని వసముమీఱ
జేరెనిటు సత్య యిది ఒక్కచెద్దమరయ.

చక్కనవంపు బోఁగవయిన సత్యకునొప్పుల కుప్పయైన యా
రక్కసిగొంగ దానెదుర రాగ వటాలున గన్నులెత్తి యా
చక్కెరబొమ్మ జూడ విరిచాలుపుసోలుపుగట్టె సిగ్గుపై
కెక్కినచూపుపొంచి మరుడేసెడి తూపులయేపుజూపెడిన్.

ఇపుడిటు రాడు వెన్నుడిదియొల్లను కల్లయె కన్నులెత్తి ని
క్కపుటెవజూతుగాకయని కన్గొనుచూపుల బెళ్కుతళ్కుతో
రపుగవః వేల్పువాకకెదురన్ వెస నీదుచుబోవుమీనుచా
యపు కెనయై యొయారములలోబడియాడెనొకింతదవ్వటన్

ఎక్కడనుండియో కవిసియేత్తెర జుట్టిన సిగ్గులగ్గమై
నిక్కరుఝణంఝణం ఘణిఘణిల్లనునాకడియంబు లందెలున్
బెక్కునితాల నంచలను బిల్చినడన్ వడినేర్వ లేతమూఱిన్
బ్రిక్కనుజేరి నిల్చుజెలువన్ జెలువంబుగ జూచినేర్పునన్.

తుమ్మెదనీకడంబెరిమతో జవులం దనియంగవచ్చెలే
గొమ్మరొయింపునింపగను కొన్ననలన్ విరియించి తేనియల్
ముమ్మరమొప్పగాసిడక మోమును దాచెదవేల యింకలే
లెమ్మదనుంచి కోర్కెలు బళీయనగా నొనగూర్పగావలెన్.

క॥ తేటయగు నీ ముఖంబును
తేటికనుంగొని యెనొందు వెసకుం జన వె
ప్పాటున నీతోడివ జగ
మేటికి వంచెదవు మోము నెత్తుముకొమ్మా.

గీ॥ అనుడు నీవెద్దకోరెద వదియనిన్న
గోరుచున్నది తలగని కూర్మి గల్గి
తుమ్మెదా నీవు వాలినకొమ్మ విరుల
యెమ్మె యితగాదె బహువుగాదే పుడమికి.

క॥ ఐనను బలునవలంగల
పానకముం గ్రోలి తెప్పబడలితివి ఖి
ద్యానంగల తేనియగొన
బూనెదవో లేకమరలి పోయెదవో తేటీ.

సీ॥ నేరేడు పండుకంటె మెఱుంగుగల్గు నీ
యొడలిందువచ్చుట బడలవచ్చు
నీముట్టెకట్టె పూనికనూదిలాగిన
చ్చుటచేతనంతయు సొలయవచ్చు
పాగరెక్కు దుంపగింత్రిగు దిట్టలుగదుంగ
బాడిసొంపగు నోరునాకవచ్చు
బురుగులదెచ్చి మూర్పులోనద్చి నిముగల్పి
కోలుచే నెదజిక్కు చాలవచ్చు

గావునను సొలపంతయు బోవునట్లు
కుండలో దివ్వెయటు మది గుదుసుపరచి

వూని యీ కొమ్మ కొరివ్విరితేనెనెల్ల
నాని నిదురింపు సందియం బూనవలదు.

క॥ అనిపల్కిన మాటలలో
దనుగోరు టెరింగి యింపుదార్కొన జుంజు
మ్మని చెలిచెవి మ్రోసెడి తే
టిని గన్గొని తేటిచెన్నటీ! యిదితగునే.

క॥ నినుగోరి యున్న యీ కొ
న్నునల న్విడి సిగ్గుపడెడి ననబోడిమొగం
బును నట్టిటుజూపి దెర
ల్చిన సాములమోర్తుమే యసీయని కడకన్.

చ॥ దరియగబోయి తుమ్మెద నతండదలించెడి రీతితోపగా
మురువెసలారు చెక్కిటను మోవిగదించిన కైదెమల్చి న
త్తరి నునుతామరాకున నతండలతేటిని దోలునట్లు రా
గరితకు వీచివీచి బిగికౌగిటజేర్చె నహా యటంచనన్.

క॥ అత్తరి నోసత్యాయని
కొత్తజివురుమేసి కూయుకోయిలరీతిన్
బిత్తరియొక్కతె పిలిచిన
దత్తరపడి చెలువముద్దు దనయంత నిడెన్.

క॥ కనికరముంచుము చెలి నా
కని కరమాస నిటువచ్చు నలయింపకు చి
క్కనిపాలుగారు నీ ను
న్ననిచెక్కిటముద్దు లిడుట నాకెన్నటికిన్.

గీ॥ అన బిసాసులరీతి నీయన్ను లేల
వచ్చి రరనిముసంబైన వాలుగంటి
ముద్దుసుద్దులుజెయ్యోలు మురిపెములును
గాంచనీకుండి రంచు దిగాలుపడియె.

గీ॥ కోరినటువంటి చెలి యొనగూడెనేని
కన్ను రెప్పిడునంతలో గడచునేడు
అల్లవాల్గంటి యెడబాయ నయ్యేనేని
నిముసమొకయేటితో సరినెగడుజూవె.

గీ॥ అట్టియెడ సత్యకూర్మి నాదిట్టనెంతొ
వేడుకొని యెట్టకేలకు వీడుకొనియె
తమి జగంబున నన్నింటి దరలగొట్టు
నట్టితమిగెల్చు సిగ్గు లేలన్నులందు.

గీ॥ మబ్బులను మించుజొచ్చినమూడ్కిదోప
పొదలుదూరిచనెడు తఱిబువ్వబోడి
యెదనువెన్నుని పరిబెట్టి నెటకొ చనుచు
మానికము దొంగకడనుంచు మానిసివలె.

గీ॥ అపుడు చామనచాయ మే నవఃపువేల్పు
గరితయెడబాపునంది త త్తరముజెంది
యొంతయునుగుంది యొనలేనిసంతబొంది
తిక్కతనమొంది మునుపున్న తెలివిడింది.

ఉ॥ మాయను దప్పనాడితిసుమా యను పాయనుగోరినై
మాయను నింతపెద్దచలమా యను మేలగితనంపుకీల

మ్మాయను నిద్దిమంచిగొనమా యను నన్వలపించుముద్దుగు
మ్మాయనునన్ను గూర్మిగనుమాయనునీకిదినాయమాయనుꣳ

ఉ॥ చాయనుజూడవేమి ములుచాయను నన్విడనాడిపోవుటె
చ్చాయను వేడ్కలింత కురుచాయను నీమదియంతదేలె న
చ్చాయను నల్కలింత తరుచాయను గోరికదెల్పించ గడ్డిపో
చాయనునమ్మియుంటిబడుచాయనుచీయనుచాయనుందనుꣳ.

క॥ ఎడబాపు సైపజాలక
తడబాటున నతడు తన యెదంగోల్పడి య
య్యడవింబడి యొడలెరుగక
వేడవిల్తుని యిడుమ నిట్లు వెపకెꣳ బడతిꣳ.

సీ॥ సోయగంబుల మోక జూచితిరా మావి
మొలకలార హొరంగు-చిలుకలార
కులుకుచన్దోయిరాచెలి యేది జక్కవ
పిట్టలార బెడంగు తిట్టలార
కడుముద్దుమోము వాల్గంటిగాంచరె వెలి
దమ్ములారా మరునమ్ములార
చిరునవ్వు గురిసెడి గరితగానరె బొండు
మల్లెలారా విరి మొల్లలార

వంకలార నునుందీర డొంకలార
కంకులార సలీసురా డొంకలార
జింకలార పువుందేనెచింకలార
యింతిచేమంతిబంతి మీాపొంతరాదె.

గీ॥ పాములార తియ్యని [illegible]
కొంచలార కడాని [illegible]
నిమ్మలార బెండగు మాసికమ్మలార
చాన విరిసోన మీ రెందు గాం[illegible]

క॥ అని పలుబాలల మాటం
వనటంబడి సోరె [illegible]
తనుమఱచి [illegible]
నవబోంష్ణ న్విరిచె జవ్వాపు [illegible]

క॥ అట ముద్దియు [illegible] మం
చ్చుటదీగ బూలుగోసి [illegible]
చోటున్న సవ్రిపుబలుకు
నటనట గనియించి పేరు [illegible]

క॥ సొమ్మెటన్నా పాకన్నైన
యెమ్మెన్ నెసుగాని [illegible]
రమ్మనక పొమ్మనక తా
లిమ్మనయె సత్యభామ [illegible]

మ॥ అప్పునే నీపు[illegible]
ట్లవిగో [illegible]
ట్టవె నీమంచసుమాడు [illegible]
కెవతిచ్చున్ సమమా[illegible]

ఉ॥ కందునో [illegible] గా [illegible]
జందవి పూదుమాపముల [illegible]

పొందగ మోపినన్ బడలునో యెలనాగలకింత వింతసో
రెందునుజూడమంచు జెలులెల్ల రలంచు టెరుంగ దింతయున్.

ఉ॥ ఏమె యిటుంటివేమె చెలువేసితివే ననచెండ్లు గట్టరా
వేమె నినున్ బడంతులెవరేనియు దిట్టిరె బూచిపట్టెనే
రామెలతల్ విరుల్ జిదుమరాదోకో దండలగూర్చరాదొకో
సోమరవైతివో మరుడు సోకుడురీతిగ సోకెనోకదా.

చ॥ అని మడతుల్చెలిం గదిసి యన్నువచిన్నెలు కన్నులారగా
గని యొడలంటి యంటిపెనుకాకలకాకయి యున్న దిస్సిరో
యని యెదియేనిమందులిడకమ్మరొ యెమ్మెయికొమ్మదక్కనం
చనువుగజల్లనౌసరుకు లన్నులు కొన్నితమారొనర్చియున్.

సీ॥ చలికెంపు టడుగుల జివురాకులతికించి
యరటితాటలు తొడలం దమర్చి
మడతిపక్కలకు తామరపాకులనుగూర్చి
విరిచెండ్లు ఱొమ్మున బిగియగట్టి
హైదోయి కెలదమ్మి కాడలెంతయుజుట్టి
విడెపాకు లింతి చెక్కిళులకద్ది
కలువపూరేకుల గన్నులపైగప్పి
కొలనిపుట్టువు మోము కలవరించి

పొలతి తక్కినమేనెల్ల బుష్పాపులను
గప్పురము గందమును మంచుగలియనూరి
విరివిగాబూసి పెనువట్టివేళ్ళసురటి
బుచ్చుకొని వీచి రప్పు డప్పువ్వుబోండ్లు.

క॥ మనుకాంక లజ్జైన [illegible]
ప్పనుసున గాంచు మను [illegible] నిసనై
గరిత యొకల్కొగలు [illegible]
బరగిన [illegible] చుఁ.

ఉ॥ కలు[illegible]కొంత పట్టగను [illegible] సి [illegible] గూర్చి హెచ్చఁ
వలిపెవుబీటనై [illegible] వనిప్పత్తి మై
దలలను నేలవ్రాల్చి కయి [illegible] బోనుమా
కోలలు కనుంగొ[illegible]న్నలక్ష్మముఁ.

ఉ॥ విల్లొకపెద్దగుబ్బలిగను [illegible] యదే
యల్లెయు వెన్ను కే [illegible] రెండునై
పల్లెలను త్రిగొంగయు [illegible] లేటిచా
ల్పల్లెనమర్చి పూనుబీక నాసని [illegible] గంటిమిఁ.

క॥ వెన్నునకు సిరిబట్టిన
యన్నలు [illegible] బల్
మన్న [illegible]
వన్నా నిసుగొల్చువారి [illegible].

చ॥ చిలుకహలు [illegible] గూర్చితే
టులగొనయున్న[illegible] యూ [illegible] సిగుహిగందుగో
యిలవలినాలిగాలి పుప్పు[illegible]ములుఁ [illegible] చలుఁ
బలసి హుటాహుటిగొలు [illegible] సి[illegible]నందగుఁ.

ఉ॥ పట్టినగందు తూపు[illegible]సు [illegible] బిప్పియా
పట్టడివిల్లుబాప్పి [illegible] యనిమూర్గి గునల్లెతో

నెట్టననిల్చి జెట్లనని నీర్గెడిదిట్టల నీళ్ళదాఁపి తీ
వట్టినిను న్నెలంత లకటా బ్రతిమాలిన గాఁచుటొప్పదే.

క॥ అనివేడినకొలఁది నెలం
తను కంతుఁడలంచసాగినఁ గ్రైదోయిఁ
మినువంక నిలిపి బలువెర
పున పమమది గుదురుపరచి మోడ్పుంగనులఁ.

సీ॥ పదియారువన్నె హొంబచ్చుడంబుగలాడ
మెరగుచాయనచాయ మేనివాడ
వెలిదామరలబోలి చెలఁగుకన్నులవాడ
మొలకనవ్వులసొంపు లొలుకువాడ
మురువారు నిండు చందురుమోము సిరివాడ
మిసిమిచెక్కిళ్ళ పెంపెసఁగువాడ
మోకాళ్ళవరకు జంపులగుచేతులవాడ
యుపురాకుమైపమ్మి యెమ్మెవాడ

అన్నిటనుగూడ వెన్నునిపిన్నవాడ
మిన్నవాడ బెడంగు రాకన్నెరేడ
నిన్నుగొనియాడ తక్కుఁబలున్నె చూడ
నన్నులకు నీడ గనిపింపు మందకాడ.

క॥ అనియిట్లు వేఁడుమాటలు
వినవచ్చిన వెన్నదొంగ వీలమరెనటం
చని సోగమోడ్పుగన్నుల
నవబోడుల యెదుటనిల్చినఁ గనిబత్తిఁ.

క॥ మనచెలితలంపు లోఁ గనఁ
గను మగఁడీనె నవ్వొనుచు గారవమున మ్రొ
క్కినకోర్కె లొసఁగునుగా
కని దీవెననిచ్చె సత్యనంటి కౌఁగిలించెన్.

క॥ తనవలపు కానిచే సో
కిన తెలివింబొందినాని క్రిందనుగనుం
గొని తమి యబ్రిము నిగ్గను
మనమున జెనగొనగ జెలులు మాటునకేగన్.

సీ॥ పసిడిచెంబులనింప బాలుంపన్నీట
వడిదెచ్చియుంపఁగ నిడిగెనొకతె
యూదినగన్నడకుంప బోసెను సికావి
యొల్లె నొకఁగొని తడియొత్తెనొకతె
లేదమ్ములపుటాకులే యందునగనొప్పు
హొంబాళసుబ్బలి యుంచెనొకతె
నెలరాతి తిన్నె జెంగలునానేసి యొప్పు
కెంపాగుపీట వైచెనొకతె

కప్పురపు విడియంబు లిచ్చెనొకతె
వైడిపళ్లెరంపు పడుగ దెచ్చెనొకతె
వెన్నగొడుగును జేబూని పట్టెనొకతె
నెరగ నొక్కతె యొక్కతి సవరించెనపుడు.

క॥ ఎరిగి చెలులుంగనె దసిని
మఱియా పెన్నొనర్చి కట్టు మసుకుఁదు ఉత్తా

మరునబ్బ్రయం చెరింగిన
గరితల కింకెంత బత్తి గల్గెడినో కదా.

కII మరియాద సలుపు సరుకులు
దొరికెఁ గరితలకు బూలతోటఁ బళిరే
సిరి కనికరముఁ గల్గిన
దొరలకు దెరవలకు నెందు దోచుం గలుముల్.

కII ఆపడతు లిట్లొనర్పగ
రాపైదలిసొంపుమీరి క్రొల్గన్నుల వా
ల్చూపుఁ నివాళిమన్నన
జూపె నతనికదియె జగముచూఁడు టాయెఁ.

గీII అతనిచూపుజాలు నన్నుల చనుగట్ల
దూరి సత్యవంకబారె నల్ల
నల్లనయ్యచాయ నల్లన చెలిపొంచు
వాలుచూపు లెదిరె మీలవోలి.

వII అడకువల్గ్గలింప నొకయన్నువవెన్నునిమోముఁగాంచుచుఁ
నుడివెనిట్లుల్ బళామిముగనుంగొనుటఁ మదిగల్గుకోరికల్
బడసితి మూడ్చనారముకోఁల్ కోలమంతయుగట్టు కెక్కె—నీ
యడవియు వేల్పుదోట కెనయయ్యెను మీ తమరిందువచ్చుటన్

కII మీమొగముఁ రేరాయని
చే మాచెలిమోముగలువ చెన్నలరారం
గా మదియను నెలరా నీ
రై మీపసపేరి కడలి కబ్రిమెపారఁ.

ఉ॥ మాసకి నేర్చకయ్య. కొరసూలిన రేంఖ్లనుగూర్చకయ్య !
తోపరివాని నన్నిటను దూచి నెలంతుక జేర్చనయ్య మా
వేసము చుట్టునుం బొలిపివేయగ నెవ్వరుజాలరయ్య నీ
వేసరినీకు నిందులకు వీలుపడంపగవయ్య యిస్సొన్.

క॥ అనిపల్కు పోలతిమాటలు
విను రాచూలొమ్ము సొబగు విం తై యొప్పన్
గనిన మడంతుక లా జ
వ్వనిమది గుర్తెరిగి రతని పైబడె ననుచున్.

గీ॥ ఇట్లు వారిచూపు లితవు లెరింగిన
యింతులందు మిగుల జంతయైన
గమలవచ్చి యోరగా నిల్చి యొయ్యార
మొలుక నిట్టులనియె గులుకుకొనుచు.

సీ॥ అనదల గనికరం బమర జేపట్టుట
మీబోటి దొరలకు మెప్పు దెచ్చు
ననబోడి కంతుగొన్నన చిల్కు గమివాడి
వాడియున్నది బలు వేడి వేడి
కొని యెవమిందు సాకులు జెప్పరాకు మా
కును నీకు దప్పులు చిక్కులిక జెక్కు
పదిమంది సవతుల పాటిదిగాదు పు
ట్టిన మొదల్ సిరిమూలలెంకిసుమ్ము

నీపలుకు తేనె సోనకై రాపడంతి
వానకోయిలరీతి నెంతేని యెదురు

జూచుచున్నది వెనుదప్పి పోయిదప్పి
కాంచి గురుతించు మని మంచలించుటయును.

క॥ ఇరుచెక్కుటద్దములలో
బెరిమ మొసక మెసగుచుండ వెలదింగని యో
విరిబోణి మీచెలిం గన
మరు డరవిరిచిల్కు లేసి మది జెరిపె ననుఁ.

ఉ॥ అచ్చరలందు పాపగమియన్నవలందును వేల్పు టింతులం
దెచ్చటజూడ మీసొబగు నీజిగి యీతెర గీహొరంగు నీ
ముచ్చటగొల్పుపాట కరముంబెరిమీరగ నన్ను గోరి తా
వచ్చుట కెన్నొపున్నెము లవారిగ జేసితి నంచు నెంచెదన్.

సీ॥ పలికెనా చెక్కుపండుల మెక్కిపలుకు రా
చిలుక పల్కుల కలవల మొనర్చు
చదివెనా చిగురు లిచ్చను మేసి కూయుకో
యిలకూతలకు హాళాహాళులు నేర్పు
వెలుడెనా తమ్మికాడలు గుక్కికదలు రా
యంచ సంచుల నడలించజాలు
కాంచెనా పొగరెక్కు గండుతుమ్మెదబారు
లిరువైపులను బనాయించి తీరు

నవ్వెనా నిండు పున్నమనాటిరేయి
పండువెన్నెల లెల్లెడ బర్వజేయు
నిట్టి వెనుదిట్ట సొగసులపుట్ట నెట్టు
మానుకొని పోదు ననుకొంటి మచ్చెకంటి.

ఉ॥ జవ్వనమందు జెల్వమును జాణతనంబున నెల్ల విద్దెలన్
బువ్వులుకానియాలి నెనవోలి ననుం మఱిగోరు దీనితో
నవ్వినజాలదే మరుడు నొకరుగా నను గోల్వడే బళీ
దవ్వులనుండు టెట్లు జడదారులకుం జడవ్రేటులొందకే.

ఉ॥ సన్నల జాయలన్ బనులు సల్పెడుబుష్పల పొన్పునుండి యా
కొన్నిన బోడి క్రిందఁబడగ గూర్మి వడుంగుల నొగ్గజేసెదన్
జెన్నలరారు నీ నెలత చెంగట నా చెలులందరున్ వలెన్
బన్నుగ వంపజేతు జెలువా చెలువన్ జెలువార నియ్యవే.

గీ॥ అనిన మెలనాగ లెల్ల లో నలరి యలరు
దండ చేనిడి కోర్కులు పండె నిండె
గొమ్మ మాకందరికి సంతసమ్ము దీని
వేయుమిక నేల తడవని వేగిరించ.

చ॥ మురిపెములూరగా గడియముల్ తనరించ గడాసి పట్టియల్
బరిపరి గిల్కు గిల్కు వన బల్చనమోపిని లేతనవ్వుల
బ్బురముగ దోప జన్నుగవ మోపునకె నడు వల్లెనాడన
య్యరవిరిసోగుబూని మరుడార్వగ గృష్ణునిపజ్జకేగి తాన్.

చ॥ చను లరనిక్క గోర్కులెపసందడి జందులువ్రిక్క జేతులిం
పొనరగ గంతుడీజగము లోనెనలంపగ నెత్తినట్టి యిం
టినిబలె నెత్తి కృష్ణుమెడ తీవియలిప్పగనుంచి యందవ బోం
ట్లైనసిన వేడ్క గన్గొనగ నింతికి నెయ్యము తియ్యమెట్టిదో.

గీ॥ వేల్పుగమి యాగిచెట్టు కొప్పవ్వులవాన
గురిసె నచ్చరలాడి పాడిరి జగంబు

పొల్పుజెందెను సంద్రముల్ పొంగిపొరలె
జిన్నయురుముల నపుడింపు జేసె మొయిలు.

కం॥ బంగారు పళ్ళెరంబున
సింగారపు రవలుగూర్చి జే సోబనమం
చుం గరితలు బాడిరి పలు
గుం గోయిల లిపురు మెక్కి కూసినరీతిన్.

చ॥ పరువములైన యాకులొక పట్టెడు దవ్వనగోసి పచ్చక
ప్పురమును గాచు నేలకులు పోకలు కస్తురిగూర్చిచుట్టియా
వెరవరికిన్ వెలందుకకు వేరుగనీయ నొకళ్ళొకళ్ళ చె
బిరెముననుంపగైకొని రివేకద కూర్ములకుండు చైదముల్.

ఉ॥ ఇయ్యెడనీకు నిట్టులొనరించుట జెల్లునె యంచు బల్కువా
రయ్యయునమ్మయుంగనిన సొగద నీ పనియంచు నాతువా
రొయ్యనదాపు జూచుకొను ముగ్గులిపిడ్డొనియంచు బ్రేలువా
రయ్యయొ దొంగపెండ్లితగవాతగువారికటంచు నవ్వుచున్

గీ॥ రక్కసులగొంగ మదినంత బక్కిరేని
దలచినంతన రెండురెక్కలను బుట్టు
గాలిమ్రాకులు దనవెంట గదలిరాగ
జెంతకరుదెంచి నిలిచె నచ్చెలులు చూడ.

చ॥ చెలియను గృష్ణుడప్డుగని చేడియ! అయ్యయు నమ్మగన్ననిన్
గలచి యలంతబెట్టెదరొ కానిపనుల్ బొనరించితందురో
చెలియ! పులుంగురేనిపయి సెజ్జకు రమ్మని కేలువట్టి ము
ద్దులుమురిపెమ్ములూర వడితో పెడతొవను బట్టిపిల్వగాన్.

క॥ వెనుకాడిన సత్యంగని
ననబోడులు గుంపుగూడి నగుబాట్లగు నీ
పనిగూడదు వినగూడదు
తనయయ్యయొసంగువరకు దాళగవలయున్.

గీ॥ ఏము తలిదండ్రులకు జెప్పియేర్పరించి
పెండ్లిగావించి వేడ్కనొప్పింపజేతు
మయ్య మామాటవిని చెలిచెయ్యివిడువు
విడువుమని వేయురీతుల వేడుకొనిన.

గీ॥ వెనుక ముందు లరసి ననబోడి వదినెంచి
చెల్మిబోంట్ల మంచిచెడ్డ లెరిగి
అత్తవారిపసువు లాలించి చెలిమిన్న
గౌగిలించి వెడలె గరుడునెక్కి.

క॥ వెలదుక లంపరు సంతస
మలవడ నట గదలియిండ్ల కరిగిరి తమసం
బులు సిగ్గులు సంతోసము
లలలంబలె బొంగి వరుస నరుచేరంగన్.

క॥ అనిచెప్పిన సూతుని మో
ముఖ గని జడదారులొక్క మూగి పెన్నుం డే
మొనరిచె నవలం జరిగిన
దనువుగ మాకెరుగజెప్పు మని యడుగుటయున్.

ఆశ్వాసాంతము

వ॥ పలుకులుదెచ్చి నల్వకిడి పాల్కడలింపరియించి పంటితో
నిల బయికెత్తియన్నిసువు నేలి బలింబడ ద్రొక్కియుల్లరే

డులమడియించి సంద్రమున డొంకనమర్చి ప్రలంబుదున్ని సో
కులకెదమార్చి కూళలనుగూల్చి జగంబులనేలునేర్పరీ.

క॥ మ్రొక్కుల యిక్కుల రవలం
జెక్కిన బొమిడికల తేజుచే నెంతయు బొ
ల్పెక్కిన యడుగుందమ్ముల
చక్కదనము గల్గువాడ జగములరేడా.

క॥ గొనముల కిమ్మగు జంగా
హనుమయ గావించినట్టి యచ్చతెలుగునన్
గొనబారుసత్యపెండ్లిన్
దనరెడి దుగగుర్క్క యిది యనంజెలువందున్.





తృతీయాశ్వాసము

క॥ సిరియనదగు రుక్మిణితో
సరియననౌ సత్యగూడి జతయై కెందా
మరహజ్జదోయి నొత్తగ
నెరప్రౌఢతనంబుతోడ నెసగెడివాడా.

గీ॥ విను తబిసిరేండ్ల గని సూతు డనియె నిట్టు
లవ్వేలడితండ్రి మానికం బంది వేడ్క-
దలను దాలిచి క్రొత్తవేవెలు గనంగ
ద్వారకావతికడ కరుదేరునంత.

ఉ॥ అచ్చటికాపులెల్ల రహహా యిదియేమని వింతబొంది ము
చ్చిచ్చుల వెల్గుదాల్చుకొని చేరెడునగ్గియొ యెల్ల తేజులన్
మెచ్చుల కోసమూని పుడమిం దిగివచ్చెడి పొద్దొ లేక నా
చిచ్చరకంటియో యనుచు జేడ్పడితాల్మినిడించిపారుచోన్.

చ. బళి యిదియేమిమించు పొగవారినమాత్రము సబ్బు లేదహా
తొలగక కానవచ్చెడిని త్రోవనువప్పుదు వానబట్ట దే
కలయునుగాదు నిక్కవముగా నిలమున్నగ నోపునంచు లో
పలజని యాపురంచుమగవారలగౌగిటద్రిచ్చిరుగ్మలుల్.

సీ॥ చల్లకుండలను బాజారులో బడవైచి
పరుగెత్తి యిలు జేర నరుగువారు

నేవంక దొలగిన నావంక దొలగి యొం
డొరుల మోము బగుల్చుచుండువారు
నెటుబోవ గాళ్లాడ కిట్టుట్టుదారాడి
పుడమిమీఁదను గూలబడెడువారు
పిల్లలు తల్లులు భీతుమీఱ గవుంగి
లించి హాయని బిగ్గ నేడ్చువారు

నగలు బంగరునాణెము ల్నాక విడచి
బరవసంబున నెచటికో పాఱువారు
నంగడుల తల్పులనుమూయ కఱుగువారు
నైరి ద్వారావతిక్ గేస్తు లట్టితఱిని.

చ॥ చలుదులచిక్కముల్ తొడలచక్కినిగొట్టుకొనంగమూపులన్
బలుపులు వ్రేలుచుండ వడబాటెసగన్ వడివచ్చి మోటుపం
చలు పయిపైమెలంచుచును జెచ్చెరవెన్నుని మోవిల వంకక
ట్టిలు బడవైచి భీతులడరన్ బుడమింబడి జోతసల్పినన్.

క॥ అగ్గొల్లవారిబేరమను
డగ్గరి చేయూతలేపి టక్కరిగొల్లం
డెగ్గెరివలన గలిగెన్
దిగ్గన నాతోడ మీరు దెల్పుం డనినన్.

చ॥ ఒడయడ యేమిచెప్పుదు మయో మనవీటి బజారువెంట బ
ల్విడిజనుదెంచె మిన్నెలుగొ వేలుపురాయడొ లేక నెప్పు డె
ప్పుడు నరుదెంచు రక్కసులపుట్టలదిట్ట యొ పెద్దబూతమో
కడుపునగన్న బిడ్డలటు గావగదే మము నెల్లనిత్తరిన్.

గీ॥ అనిన దన మది నారసియంతకట్టు
దెలిసి చిరునవ్వుమోమున మొలకలెత్త
ననియె జడియకుడయ్య మీయంత్రవార
లిట్టులైన కాలంబున కేది పరువు.

చ॥ విను డటులేగుదెంచునది వేలుపురాయడుగాడు ప్రొద్దుగా
డొనర శమంతకంబు దలనొప్పగదాల్చి వేడ్కవచ్చు ని
ఘ్నుని కొమరుండుగాడె తనకుం సత తేరులసామి కూర్మిపెం
పున నలమానికంబమరె పొల్లగునే కలవారి కూరుముల్.

క॥ అని మరియు నుగ్రసేనుని
కొనగూడిన రతనమెంతయో తగియుండున్
గనులార జూతుమంచర
మును చెలువకు దయ్యమాప మొద్దునుగూర్చున్.

సీ॥ అనిననెల్లరు బల్కిరవునవు నా బమ్మ
చెయ్వులన్నిటను బిచ్చితనముండు
ముసిడికాయలకు బొల్పెసగు సోయగముంచి
పనసపండ్లకు ముండ్లుబూనుకొల్పె
తుంగముస్తకు తావి దోరంబుగాజేర్చి
బంగారమునకు నొసంగదయ్యె
పిసినిగొట్టుకు డబ్బు బెల్లుగా నొనగూర్చి
యీగికల్గిన వాని కీయదయ్యె

మగతనము లేనివానికి సొగసుకత్తె
దార్చినట్లుగ నాశమంతకము నుగ్రి

సేనరాజున కీక బ్రిసేనునన్న
కిచ్చె బువితేండ్లకెల్ల గన్నెబ్బగాగ.

క॥ అని యనుకొనుచుండంగా
దనగీముంజేరి యింటతగువారిగ గొ్రి
న్నునబోడిక మురిపెంబుల
గనిసత్యగదమ్మ్రగుబ్బగాంచెగ మించెగ.

క॥ తాబొందిన తంటాల్గా
రాబమ్మ్మన నింటిలోన రాచుట్టలకెం
తేబల్కి సంతసంబిడె
తోబుట్టుప్రిసేను డెలమితో మైమఱచెగ.

గీ॥ రాకొలపుమిన్నయైన సత్రాజితుండు
మంచిగా నింటిమూల శమంతకంబు
నుంచి పువ్వులబూజగావించుచున్కి
రోజునకునెన్మిదేసి బారువుల మేల్మి
బంగరువు తప్పకుండ నొసంగుచుండె.

క॥ అత్తరి గోడలు మేడలు
నెత్తగుబురుజులు నపంగు లిండ్లునుగొట్టాల్
జిత్తరువులు గంబాల్మేల్
పుత్తడి నమరింపజేసె బొలుపారంగగ.

ఉ॥ చేయనిజన్నముల్ నెనరుచే నలరింపని బీదపిండ్లు లై
సేయనియిండ్లుముక్కుపయిజేయిడిచూడనివేల్పుటాం డ్రహా
హాయని యెన్నియో కయిత లల్లనికైనరులగ సెబాసు వ
హ్వాయననట్టి తేండ్ల గనవచ్చునె యాయదనుగ దలంపగన్.

చ॥ తిరుగుట మానికంబులను దీరిచినట్టి కడాని మేడలన్
కరగుట లెవ్వియే బనులకై తనుగాంచిన బీదలంచునన్
జరుగుట పున్నెముల్గలుగు జన్నములన్ వగునోలగంబులన్
సురుగుట చెడ్డచెయ్వులను సూవె ప్రసేనునసుంగుటన్న కున్.

చ॥ ఒడలినిజూచి దువ్వలువ లోగిక మాకిఁపొట్టజూచి కా
ల్నడగని జోడు బోడితలలంగనిపాగలు పోగులెంచి తా
వడుగును బెండ్లి జేసికొన బట్టెదు సొమ్ము నొసంగు బీదకే
ర్పడగ ప్రసేనునన్న యదిరా యిదిరా యల కెంత యోతగున్.

ఉ॥ పచ్చలు గెంపులున్ రవలు బంగరు వేలుపు రేనిరాలు దా
నిచ్చి హారంగుబొమ్మ లమరించుమటంచని తండ్రియానగా
నిచ్చను సత్యబొమ్మలొనరించెడు వారలబిల్చి వెన్నునిన్
ముచ్చటలూర నొక్కచెలి ముద్దిడునట్లొనగూర్పు జేయనున్

గీ॥ మరియు నెవయందు నేరీతి మలయునట్టి
చెల్వగా కట్టెచెలకాని చెయ్వులన్ని
వేడ్కజిత్తప్పులందు గావింపజేసి
ముగుద చెలికత్తెలకు జెప్పి మురియుచుండె.

క॥ అన్నెలతయిట్టులుండన్
జెన్నలరన్ దండ్రి యుగ్రసేనుండను రాం
మన్నియకు శమంతంబా
వెన్నుం డిమ్మన్నయట్టు విని డెందమునన్.

మ॥ తగు సేవెన్నునకిట్టులాడ నిసిరో ద్వారావతిన్ [illegible]
పగువాల్గంటిని బెండ్లియాడునెడ నాపై బల్మి జేకొండుప్రబల్

మగలెవ్వారయినఁ గడంగియిదియామామూలనుఁ గృష్ణుడీ
తగవుఁ మాలిన శాయనింగొలుచ వంతల్ జెందకే తప్పునే..

గీ॥ ఒరులనెలతల నూరెల్ల వరిగితిరుగు
గట్టితుంటరి ఔడుగా గలిగెనింక
నొకనిచే సొమ్ముగని యోర్చియుండగలడె
చెన్నటులపొంత కెప్పుడు జేరరాదు.

చ॥ అడుగునొకో శమంతము నహా యది యెట్టులొసంగువాడనా
యొడలిని నానియున్న యెడ నూపిరియిమ్మన నిత్తుగాక కా
రడవుల వానయెండలకు నాకలిదప్పుల కోర్చినిల్చి మిం
దొడవునుగొల్చి వేల్పులకునుం గొనరానిది గొంటినక్కటా.

గీ. అని మరియు నిట్టుదలపోసె నత డెడంద
శోకులనుగొట్టి వేల్పులసాకు జెట్టి
యిట్టి చెడుచెయ్దమున కేల నిచ్చగించు
నిచ్చగించిన దప్పునే యీక నాకు.

గీ॥ చక్కదనము కెల్ల యిక్క మేల్గొనముల
నిడినపెట్టె విద్దెలిముడుకొట్టు
నైన సత్యనిచ్చి యడుగులుబట్టిన
నెంచి నన్ను గనికరించునేమొ.

గీ॥ పేర్మిసొమ్ములిచ్చి పిల్లవాండ్రనొసంగి
చెన్నటులను బూజ సేయుచుండు
బడుగులెల్ల మెడల వారిమేలూరక
మీదికెగిరివచ్చి మోదకుంట.

గీ॥ ఇట్టు లేమేమొయనుచుండ నింపుతో బ్రి
సేను డడవిని వేటాడబూనిమంచి
తేజి నాయిత్త మొనరించి తెమ్మటంచు
నానగావించి యతడును లోనికరిగి.

గీ॥ ఇంటివేల్పుకంటె హెచ్చుగాబంగారు
పెట్టెనిడు శమంత మట్టెతీసి
యింపుబెంపునింప నెవదాల్చుకొనెనన్న
వలదు వలదటంచు బలుకుచుండ.

సీ॥ ఆకుపచ్చనిరంగు షోకుదుస్తు హొరంగు
కడలన్ని దట్టంపు టడవిజేయ
రతనంపు బొమిడిక రవలజిగాజిగి
నిరుకే్రవలను నన లేచియెత్త
తళతళలాడు చికిలికత్తుల బెడంగు
లెపనెడదొడగి యీరెండగాయ
వలెవాటు సవరించు వలిపె హొంబట్టుసే
ల్పుషమి యెల్లెడల బుప్పొడులగురియ

తనదు వేసంబు ననకారుతరి నెలప్పు
పూలదోట వితంబున బొలుపెసంగి
జేసి బోయలు బంట్లు వజీర్లుబూన్కి
బరవసంబున గొల్చిరా బయలువెడలె.

చ॥ వలలుఉలమ్ము లీటెలుసివంగులుగుక్కలుడేగలుఁబయిఁ
గలిగినమోత్రకాండ్రు గమికాండ్రును వెంబడిరా వజీర్ల ప

గ్గెలనుడు లాలకింపుచును కేరడమాడుచు గేలికొట్టుచున్
జెలువుమగంటిమి న్ననబ్రిసేనుడు ద్వారకదాటిబోవుచోన్.

గీ. తడుపుకొల్లాయగుడ్డ నొాదలనుడాల్చి
సత్తరువులోన వంటకై దుత్తయును ప
నంటియును గట్టియలుబూని జంటలేక
నెవ్వడోయొక్క ముదిబాప డెదురుకొనియె.

క॥ అదిగని విన్నాణము గ
ల్గు దొరల్ చనపలదు వేటలోపల గడు గీ
డొాదవు నన వినక నడచెన్
విదివ్రాల్దాటంగనెట్లు వీలెవ్వరికిన్.

చ॥ తనతెలిమావుతెమ్మెరనదల్చి వడిన్జనుచుండ మేల్మిగా
ల్పునుసడలించి యుస్కొలపి చూడకడన్ గడముట్టిబారి చ
ప్పునసరుదెంచుగుక్కలగముల్ భవుభొయులివు ల్సెలంగవెం
టనుబడి నా వదీర్లను కటార్లతుటార్లనువెన్కయై రటన్.

గీ॥ తెంపుబెంపున నేయడ్డగింపులేక
నడగతోడన నడవిలోబడి తొడంగి
గుట్టలునుబుట్టలును చెట్టుపట్టులరసి
యరసి మెకములదొారసి వేటాడునపుడు.

గీ. అచ్చటికిదాపునందున్న యట్టి వింజ
మనెడుగుబ్బలినుండు బోయలకు బెద్ద
లైనవారలు సనుదెంచి తేనిగాంచి
మొ్రక్కి యొకపున్గుపిల్లని మోెలబెట్టి.

క॥ పబువా చూచితె పింజం
బబుబరమా నెట్టివారికైనను నెంతె
త్తుబలే మాయింక్లటనుం
డు బగల్ రేయియును జీకటుల్ చిమ్మనుచో

క॥ అందలి మెకపుంతేడులు
నుం దుప్పులు పెద్దపులులునుం జిరుతలు బల్
పందులు లేళ్లు సివంగులు
వంవలు వేల్సుమ్మ రమ్మ్ర వానింజూడన్.

సీ॥ వానిదుంపార నీతోన యేమందు దు
ప్పులపిల్లలే పెద్దపోతులంత
సామి చూచితివె యూచముఱుపందికి వెండ్రు
కింత భీకంగ జిమ్మించి కోట్లు
నయ్య పెద్దసిరికాయం తేసి తెలిగుండ్లు
జలజలరాల్చు నేస్గులు బెనంగి
చెట్టంతయాంబోతుబట్టి నేలకుగొట్టి
కొనగుట్టవర కీడ్చి తిను మెకాలు

చూడ సొంపా కొదమ లేళ్ళు చూచినంత
నింటిమాటెత్తనీయని యేదుగుంపు
సింగములకైన నింత తొలంగిపోని
యడవి దున్నలు గొరనాసుఁ ందుగలవు.

క॥ తోడరి యెలుగెత్తి యార్వన్
బిడుగులు పడిరాలు పెద్దపెట్టున నొకె దూ

కుడుజేసిన మావింజము
దడదడలాడించు సుమి కొదమసింగంబుల్.

క॥ అమ్మా యయ్యేలుగుల నా
బమ్మెట్లొనరించె నొక్కొ పరుషడిలో సిం
గమ్ముల దమ్ముల జేయును
రమ్మా మాపాలము జూతురాయడ యింకన్.

గీ॥ అనిన సంతోసమంది తే డట్లె యనగ
వెంటనిడుకొని యొకజాలు వెంబడించి
అద్దె పొనపొన మబ్బానునట్టె చోట
యెంతదవ్వాది చెలకపెట్టయటంచు
నిల్లిదే యంచుగొని పోయి రల్లతేని.

సీ॥ మున్నగస్త్యుండు రా బుడమిసాగిలి మొక్క
నుండుమిట్లన బండియున్నవాని
పాపసొమ్ముల సామి రావణంకులకున్కి
యగు నేటి చెలిపక్క తగులు కాని
నిండియా నడిమికి రెండుపంపులుగాగ
నమరించు పెద్దగట్టైనవాని
కడుమెకంబులకు దొంగలకు తేండ్లకు నిరా
భారులకిక్కయై పరగువాని

తమ్ములకు గల్వ పూవుల కిమ్ములైన
వలపు తెలినీటి కొలకుల వాసిగాంచు
నెత్తముల వేల్పులచ్చరల్ నెత్తమాడ
వేడుకలుగూడ జూచెనా వింజమపుడు.

కం॥ కని యిది కాంచినజాలదే
మనుటెందుల కేండ్లుబూంట్లు మజ్జాగె
మ్మినుపట్టి నిక్కి యెగురం
జనదే యీ గట్టుకొనను జనువారలకు

చం॥అనితలపోయుచుఁ గరకుటమ్ములగోరిల్లుపిల్లగ
మొనసిన కారుసింగమును మోటెలు గుంటెన
దినిబాగ రెక్కదున్న నొకదెబ్బకు బెబ్బకుజబ్బ
దునిసిపడఁ వడిఁ నెరపె దూలకవెంపు జెండా

సీ॥ దిట్టమాయేన్గు గీపెట్టుచుండగ దొండ
మట్టెబిగ్గనబట్టి కొట్టనేల
గొరివ్వాడిగోళ్లెత్తి కొట్ట రివ్వునవచ్చు
కోరిల్లుపిలనయీటె గురిచ్చు
యేనుంగురా తల పైనుండి కుప్పించి
యురుకుసింగము తల నొడిసి
కొరికివేయగనోపు దెరచివచ్చెడి పెద్ద
యెలుగుబంటిని చెట్టు కేసి

దుష్టులను జేరిల్చు నడవిపందులను
కణుజులను గెల్చు యేదులగమి నవల
లేళ్ళసవరాల నెనిమిదికాళ్ళవాని
వాల్మెకంబుల గూల్చు నవ్వారిగా.

క॥ పఱచియలేడిని బట్టుఁ
బిఱుతివియక సింగములను బీరమునం

నెఱజతుం బందుఁ గొమ్మల
విఱుచుచుఁ బట్టుకొని మింట వేల్పులు పొగడన్.

కII మాటికిఁ దను చెట్టు నెక్కుచు
చాటుననున్న నలుబోన్ను సైన్యము దేశ
ప్పాటునఁ గాంచుచు తెగలంబుల
గాటముగాఁ జంపె నవియునఁ వేటయనన్.

కII ఇటు వేట సల్పుచుండఁ
జటుక్క మానకుంభ నొక్కసింగము వనవె
న్కటి వైపునుండి వైబడి
పటుక్కుమని పులియ కొఱికి పదద్రొక్కెనన్.

కII పదద్రోసి తోకమ్ము నిమ్మఁ
గడు వెంబడించె నంతసమయమునఁ గైకొని బ
ల్వడి బాలుచుండె నిన నె
య్యెడ తాఁ సంతోసమంత తానె విలసిల్లెన్.

గీII అత్తటిని జాంబవంతుఁడనుపట్టి యెలుగు
బంట్లతోడ్తో వేసుంగు నొగతుచే శ
మంతకము నెల్లటను జూచి వింతబొంది
కొడుకునకు దీసికొనిపోవఁ గోర్కెగలిగె.

గీII పచ్చకంటమెరసము చేసి మార్గాని
కిలువెంట నెక్కటాలుపట్టి
పుడమిఁ ద్రిప్పికొట్టి గుహ ద్రింగువానికి
తలుపు ఱప్పము లైనెను గాదె.

క॥ సింగము నిటుజంపి రతన
మంగొని జాంబవంతుడు వింజపుంబ...
... జని ... ని
చ్చెం గొడుకుల కెంతవారు జే...

క॥ ... చ్చువారల్
క... నడవినియ వె...
... గాని తెంపంబులు
దటుపటుక్కునగ గాలి తలపోసి...

సీ॥ రాజుగారైన సత్రాజిత్తు ... వచ్చి
మాతమ్ము డేడని మనలనడుగ
నేమిమాటాడుదు మెందుజూచితుము
భంగపాటుడు వాతపతి బహ...
యుండు మాయిసత్రాజిత్తుయొగి మాకువె...
పుట్టుపిల్లలు సింగపుంగొ...
బిదిలిపిల్లలు ... పిలుకక్కాణిము
...యములేవి తెండు తేతెండు...

న... నామ మనసు ...
సన్న ... విచ్చి మాచిన్నతండ్రి
న... నాకు నేమేమిచెచ్చెననిన
నేబదులుసూట సుడున్నదు మేది...

చ॥ అనియిటు చింతచేసి విగులందుచు గుండు...
నినిగనియుం...యుక్ చెలుప నెక్కొను ...

నను ఫులు [illegible] [illegible] [illegible] [illegible] తొడంగి భ
గ్గన [illegible] [illegible] [illegible] [illegible] నేడ్చె నేమనన్.

గీ॥ అసుగుసై దో[illegible] [illegible] పల్కు
[illegible] [illegible] [illegible] [illegible]
గా[illegible] [illegible] లో[illegible] [illegible] [illegible]
[illegible]మ్మ [illegible] [illegible] [illegible]ంచు [illegible]సిల్లు.

ఉ॥ కాయను [illegible]దు [illegible] [illegible] [illegible] [illegible]ల పాలితోకచు
క్కాయను [illegible] [illegible] [illegible] జక్కదనంబు కెల్లని
క్కాయను [illegible] [illegible] [illegible]యను తియ్యని లేతమావిమో
కాయను [illegible] [illegible] [illegible] కాయను గాయను గాయనుంగనున్.

ఉ॥ పాయను [illegible] [illegible] [illegible]పా యను మంచిగోనాలమేలితి
ప్పాయను [illegible]సిజంపు[illegible]రపాయను నాకడరార మేల్మి కు
ప్పాయను [illegible] లేల [illegible]యను [illegible]రగు గంతుపుప్పొదూ
పాయను [illegible] [illegible] [illegible]యను బాయను జీయనున్ దనున్.

చ॥ డాయను [illegible] [illegible] [illegible]డాయను [illegible]దురారమంచిగో
డాయను [illegible] [illegible] [illegible]డాయను నన్నురిపించు [illegible]డు నీ
డాయను [illegible] [illegible]డాయను నీయొక లెట్టునైతు దో
డాయను [illegible] [illegible]డాయను [illegible]డాయనున్ వినున్.

ఉ॥ రోయను [illegible] [illegible] [illegible]రోయను నా [illegible]దారితమ్ము [illegible]
ట్రోయను [illegible] [illegible]రోయను నిన్నెగ పెట్టుఁబ్రరా
రోయను నీ [illegible] [illegible]రోయను సీవలె నేవ వేటబో
రోయను [illegible] [illegible]రోయను నేనెటునైతు రోయనున్.

క. అనియిట్లు తోడబుట్టిన
చనువున నెనగానరాని జాలింబడి తూ
లిన మెదపోలిన మెయితో
డను కొంతశమంతకం బెడందందోపన్.

ఉ॥ నేరుపుమై నెదం దనర నిన్ను గనుంగొని పెద్దలెంచగా
నేరరు నీవెలన్ సతము నిన్ గనిమంటిమి నీగొనంబు బం
గారము నీను నీకతనగా వెజగంబున కెంతొ మేలు వ
హ్వా రతనంబ నీ యొడలువాసిన నా యొడలేల గాల్చునే.

సీ॥ తమ్ముడా హాశమంతకమా యొచటనుంటి
వెవని పాల్వడి కలివిచ్చుచుంటి
నీదుసింగారంబు నీదుబంగారంబు
తరగలై తిట్టలై తనరునహహ
నీవుకోర్కెలను నిండించు నింతులుబీద
లెటునంత దరిగాంతు రెందుపండు
పొల్లులాడనివాడ పొద్దొసంగినలచ్చి
పోయితే నిల్కడ బూనలేవె

పొలుపుగలవాడ వేవెల్గు వెలుగుదాన
అనుగు చెలిదిట్ట సుకముల కొటపట్ట
మురిపెమిడుచంట కరువుల దరుముపంట
యంచు బలవించు బ్రిదుకుబెట్లని తలంచు.

గీ॥ మును శమంతక మణిగ్రసేనున కొసంగు
మనుచు గరివేల్పుగోరి నట్లుచటనిచట

వారలాడిన మాటల బారజూచి
యరసి యిదివాని పనియె కానగునటంచు.

సీ॥ ఔరా తుంటరి మానికంబునకున్నై యాసించి నాతమ్మునిన్
నేరంబింతయు లేనివాని దునుమన్ నీచేతులెట్లాడెరా
యోరి నల్లనివాడ నీకోలపు చెయ్యుల్ జూపితే విన్నవా
రేరంజీయనరో యటంచు బలుమారెన్నైత్తియారెల్లెడన్.

కం॥ మాటల బెరకతలందున్
సూటీ ఫోటీ నుడువుల సూచాయల న
మ్మేటిపయి నపనెపమ్మున్
జాటించె నిజంబటంచు జగము న్నమ్మన్.

గీ॥ ఎవ్వరైనను దన్నింత హెచ్చరించ
గొల్లయిల్లాండ్రు మరగిన కోడెకాడు
దొంగపనినట్టు టక్కరితోడబుట్టు
వెవ్వడవ్వాని చెయ్దమం చెరుగజెప్ప.

క॥ ఈఱాగున రోకంటన్
రోలన్ బాడంగ నతడునుం దెలిసికడున్
దూలియిక నేమి తెరగని
లోలోదలపోసి తనకొలువునన్ జెప్పన్.

॥ వనుపడనాలకించి బలభద్రు డెనంగనరానికిన్క భ
గ్గనవడిమండి తోకచురుకానగ ద్రొక్కినత్రాచురీతి నా
యనుగగుతమ్మకుట్టి నిటులారడి సేయగ వట్టితప్పుమో
పినపెనుతుంటరిం దునిమిపెంపుజెలంగెద నిప్పుడంచు నే
పున దననాగలిన్ బయికిబూనిచి పట్టి చనంగ నడ్డమై.

శా॥ అన్నా తొందరయేల యాగు మది జేయంబూనినన్ బెద్దలన్
విన్నాణంబు గలట్టి వారలను మెప్పించన్ వలెన్ ముందుగా
దెన్నుం జూడక మంచిచెడ్డ యెఱుగ కెంతే తొందరల్ జెందువా
రెన్నండున్ జెడిపోవుదురంచు వినవే యిట్లేలనం చోర్మిమై.

గీ॥ కినుక డించు సాత్యకిని జూచి నందుని
కొడుకు పెద్దవారి నడుగవలయు
ననిన మాట కెంతొ యలరి మంతులబిల్చి
యెఱుగ జెప్పి కర్జ మెట్టులనియె.

క॥ ఎఱిగినవారల కెల్లర
కెఱుకయగుచు జగము మనుప నీ బుట్టిన నే
ర్పరి మంతులచే నెఱుగుట
తెఱగిదియని యొప్పరసను వెల్పుటగాదే.

చ॥ అనవుడు మంతులిట్టులనిరయ్య ప్రసంగవశమ్మునందు దో
చినయటు విన్నవించెదము చెప్పగలాడిల లేదు మీకు త
మ్ముని గడతేర్చి యాపదనముల్ గొనినావ పటించు నీకు వ
ట్టి నెపము పెట్టినట్టి సునతిన్ బరిమార్చగ జెల్లదిప్పరిన్.

ఉ॥ ఇప్పుడ వాని జంపునెడ నెల్లరు మానిక మీరె కొంటిరన్
దప్పును మీపయిన్ సమయ మెపుడు గుర్తింతుము గాన వానినే
చొప్పుననైన బట్టుకొని చూపి వితానపు మెల్ల మాసిపో
నప్పులుగాకె దున్మ నహహా యని మెచ్చు జగంబులన్నియున్.

గీ॥ అనిన సంతోసపడి కన్నుదోను నాగ
నుగ్రసేనుండు బలరాము డొప్పుకొనిరి

వసనుమలుం గొడుకులు దమ్ము లనుగుచుట్ట
లెల్లవారలు నిదియ పోచెల్లుననుడు.

చ॥ ననవిలుతుండు సాత్యకియు నల్లనిబట్టగలట్టిజెట్టి కం
తునికొమరుండు సాంబుడును దొడ్డమగంటిమిగల్గు చుట్ట ల
ప్పనికయి జాడదీయగలవారు వజీర్లొక కొందరంటిరా
జనియె బ్రసేనుడేగు కడచాయల నా కరివేల్పు సెట్టనన్.

చ॥ చనియడవిన్ దగన్వెదకి చచ్చియిలన్ బడియున్న యాప్రసే
నునిగని వంతబొంది యిటనొంచెనె కట్టడి బమ్మవ్రా లహా
యని రతనంబుకై వలువలన్నియు గుత్తుకనున్ మొలన్ గనుం
గొని యెటలేక యుండిన దిగుల్పడిరందరు వెన్నుడంతటన్.

చ॥ ఇదె కను డొక్కసింగమిట నేడ్తెర వీనిని దున్మివైచి పే
రెదవెలుగొందుమానికము నెంతయునైకొని పోవనోపు ని
య్యది పెనుగోళ్లజీరు గురు తల్లదె పల్గమి నొత్తెపుత్తెనా
నిదె బువి కాలిజాడయని యేర్పడగా నెరిగించి పిమ్మటన్.

గీ॥ కడగి బొబ్బమెకపుగాలిజాడనుబట్టి
యెల్లవారు వెంబడించి నడువ
నల్లనయ్య యడవినడివారమునకేగి
డెల్లియున్న మెకపుతేనిగాంచి.

